జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :323 పేజీలు 8 వెల : 5 బుధవారం 13 ఆగష్టు 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజి |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## బీహార్ ఓటర్ల జాబితా సవరణ

విచారణచేపట్టిన సుప్రీంకోర్టు

వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశం

ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేమన్న ధర్మాసనం



## తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

ఉరుములు,మెరుపులతో వానలు పడతాయ్

ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావద్దు

ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్న వాతావరణ శాఖ

భారీగా నీటి చేరికతో సాగర్ 16 క్రస్ట్ గేట్లుఎత్తి నీటి విడుదల

నీట మునిగిన వరంగల్ జంటనగరాలు

మత్తడి పోస్తున్న పలు గ్రామాల చెరువులు

పొంగి ప్రవహిస్తున్న ఆకేరు వాగు



# పక్కాగా ఉచిత బస్సు ప్రయాణ పథకం

### ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు

### స్త్రీశక్తి సన్నద్ధతపై చంద్రబాబు నాయుడు సమీక్ష

అమరావతి:రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సీఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు- సామర్థం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సీఎం నిర్దేశిరచారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు. ఈపోస్ మిషన్లకు జీపీఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్ధంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. అవసరమైన చోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటు- చేయాలి. ప్యాసింజర్లకు సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటు-లో ఉండాలి. రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ- ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు.



## రెండు జడ్పీటిసిల కోసం ఇంత దారుణమా

దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యం అపహాస్యం

టిడిపి ఏజెంట్‌లా డిఐజి కోయ ప్రవీణ్

మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

స్థిరంగా వెండి ధరలు



## కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం



దిల్లీ: దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అలాగే, పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లఖ్‌నవూ మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని రూ.5,801 కోట్లతో చేపట్టనున్నట్లు పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీఅధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు.



# రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి

### వనరులను సద్వినియోగం చేసేలా ప్రణాళికలు

### అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సౌకర్యాలు

### అటవీశాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

## తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు

ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు

అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష





## మంత్రి పదవిపై మరోమారు రాజగోపాల్ కస్సుబుస్సు

ఇద్దరం అన్నదమ్ములం సమర్థులమే అని వ్యాఖ్య

ఖమ్మంకు లేని నిబంధన నల్లగొండకే ఎందుకో



## నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం

బండి సంజయ్‌కు

కెటిఆర్ లీగల్ నోటీస్ జారీ

ఉదయం

## బీహార్ ఓటర్ల జాబితా సవరణ

న్యూఢిల్లీ: బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు- ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చుని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు; గతంలో నమోదైన మరణాల సంఖ్య; ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఆధార్ సేవలను కీలకమైన గుర్తింపు డాక్యుమెంట్‌గానే పరిగణనలోకి తీసుకుంటున్నామని, భారతదేశ పౌరసత్వానికి అది కచ్చితమైన రుజువు కాదని, సరైన వెరిఫికేషన్ తప్పనిసరని ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న వైఖరిని సుప్రీంకోర్టు సమర్థించింది. బిహార్ ప్రత్యేక సమగ్ర సవరణ కు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఆధార్‌ను కంక్లూజివ్ ప్రూఫ్‌గా ఆమోదించలేమని ఎన్నికల కమిషన్ చెప్పడం సరైనదేనని జస్టిస్ సూర్య కాంత్ అన్నారు. ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టే అధికారం ఈసీఐకి ఉందా అనే ప్రాథమిక అంశాన్ని నిర్ణయించాల్సి ఉంటుందని జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. అలాంటి అధికారం లేనట్టయితే ఈ అంశం ఇక్కడితో ముగుస్తుందని, ఆ అధికారం ఈసీఐకి ఉన్నట్లయితే ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియపై ఎలాంటి అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబాల్ తన వాదన వినిపిస్తూ, 1950 తర్వాత పుట్టిన ప్రతివ్యక్తి భారతదేశ పౌరుడేనని, అయితే ప్రస్తుతం జరుగుతున్న ఎక్సర్‌సైజ్‌లో విధానపరమైన తీవ్ర తప్పిదాలున్నాయని అన్నారు. ఉదాహరణగా ఒక చిన్న అసెంబ్లీ నియోజకవర్గంలో నివసిస్తున్న 12 మందిని చనిపోయినట్టు- పేర్కొన్నారని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించ లేదని అన్నారు. పోల్ ప్యానల్ సరైన విధానాన్ని అనుసరించకపోవడం వల్ల పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపు జరిగిందని, ముఖ్యంగా అవసరమైన దరఖాస్తులు సమర్పించలేక పోయిన వారిపై ఈ ప్రభావం ఉంటుందని అన్నారు. 2003 ఓటర్ల జాబితాలో పేరున్న వారిని కూడా కొత్తగా ఫామ్‌లు సమర్పించమనడం, అలా చేయని పక్షంలో రెసిడెన్స్‌లో ఎలాంటి మార్పు లేనప్పటికీ వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈసీఐ ప్రకటించిన గణాంకాల ప్రకారం 7.24 కోట్ల మంది అవసరమైన ఫామ్స్ దాఖలు చేశారని, అయినా 65 లక్షల మంది ఓటర్ల పేర్లు సరైన వెరిఫికేషన్ లేకుండా తొలగించారని అన్నారు. పేర్ల తొలగింపును బలపరచే ఎలాంటి సర్వే నిర్వహించ లేదని అఫిడవిట్‌లో ఎన్నికల కమిషన్ అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్టు-, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్టు- ప్రకటించడం వంటి తప్పదాలని సరిదిద్ద వచ్చన్నారు. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని కోర్టుకు విన్నవించారు. ఈ క్రమంలోనే వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

## తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

హైదరాబాద్:తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తు.. చర్యలు చేపడుతుంది. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం అయ్యేలా.. చూస్తుంది. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. జిల్లా ప్రజలు వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నారు. పొలాల దగ్గరకు వెళ్లాల్సిన రైతుల కూడా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజల దృష్ట్యా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 కు ఫోన్ చేయాలని అధికారులు వెల్లడించారు. ఇకపోతే ఎగువన కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టుకు 1,77,173 క్యూసెక్కుల వరద వస్తోంది. స్పిల్‌వే ద్వారా 1,28,768 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటి మట్టం 589 అడుగులుగా ఉంది. ఇకపోతే వరంగల్, హనుమకొండ, కాజీపేటలో భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, ఇతర లోతట్టు- ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. రహదారులు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై భారీగా నీరు నిలవడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వర్ధన్నపేటలోని ఆకేరువాగు పొంగిపొర్లుతోంది.

# రెండు జడ్పీటీసిల కోసం ఇంత దారుణమా

అమరావతి: పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికలు ఎప్పుడూ జరగనంత ఘోరంగా జరుగుతున్నాయని వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. 2017లో నంద్యాల కంటే దారుణంగా ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.. మంగవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జమ్మలమడుగు, కమలాపురం ప్రాంతాల నుంచి టీడీపీ కార్యకర్తలు క్యూ లైన్లో నిలబడి ఓట్లు వేస్తున్నారని.. దొంగ ఓట్లు- వేసిన వాళ్ళ పేర్లతో సహా మా నేతలు వివరాలు తెలిపారన్నారు.. పోలీస్ యంత్రాంగం వైసీపీ నేతలను బూతుల దగ్గరకు రాకుండా అడ్డుకున్నారు.. మా పార్టీ ఎంపీ అవినాష్ రెడ్డిని అదుపులోకి తీసుకుని ఇష్టానుసారం తిప్పారని మండిపడ్డారు.. ఇవాళ ఖాకీ దుస్తులు వేసుకున్న సంగతి మర్చిపోయి టీడీపీ ఏజెంట్ లా ఎన్నిక జరిపే కార్యక్రమం డీఐజీ కోయా ప్రవీణ్ చేపట్టారని ఆరోపించారు. ఇంత దారుణంగా ఆయన ప్రవర్తిస్తుంటే సమాజం చూస్తూ ఊరుకుంటుందా..? అని ప్రశ్నించారు. పోలీసులు దొంగ ఓట్లు వేసే వాళ్లను అడ్డుకోకుండా వీళ్ళే తీసుకువెళ్లి వేయిస్తున్నారు.. పులివెందుల వైసీపీ కార్యాలయంలో అవినాష్ రెడ్డి కూర్చుంటే స్వయంగా డీఐజీ వెళ్ళారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.. మరో డీఎస్పీ నానా దుర్భాషాలు ఆడారని.. కార్యాలయం బయట ఉన్న జనాన్ని చెదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.. మీరు ఖాకీలు వదిలి పచ్చ చొక్కాలు వేసుకుని తిరిగితే బాగుంటు-ంది.. నేను రాజకీయాల్లోకి వచ్చాక ఇలాంటి రాజకీయాలు చూడలేదని విమర్శించారు.. మీరు తీసుకువచ్చిన సంస్కృతి మిమ్మల్ని, మీ కొడుకును వెంటాడదా..? అని నిలదీశారు. చంద్రబాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోతారు.. మీకు ఓటేసిన వాళ్లకు చంద్రబాబు ఎందుకు ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారన్న భావన కలగదా..?



అన్నారు. పోలీసులే ఎన్నికలు చేసే దుష్ట సంప్రదాయానికి శ్రీకారం చుట్టారన్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు వాళ్ళు విచ్చలవిడిగా పోలింగ్ కేంద్రాల్లో అక్రమాలు చేసుకునేందుకు అవినాష్ రెడ్డిని అడ్డుకుంటు-న్నారు.. చంద్రబాబు దగ్గర శెభాష్ అనిపించుకునే ప్రయత్నం చేస్తున్న డీఐజీ కోయా ప్రవీణ్.. దీనికి తప్పనీ సరిగా మూల్యం చెల్లించుకోకతప్పదు.. ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతుంటే మా ఓటు మాకు ఇప్పించండి అని జనం ఎందుకు పోలీసుల కాళ్లు పట్టుకుంటున్నారు.. మహిళలు తమ ఓట్ల కోసం ధర్నాలు చేస్తున్నారు.. అక్కడేం జరుగుతుందో రాష్ట్రం మొత్తం చూస్తున్నారు.. జమ్మలమడుగు వైస్ చైర్మన్ వచ్చి దొంగ ఓట్లు- వేసి వెళ్ళారు.. వైసీపీ కార్యకర్తలు బయటకు రాకుండా చేసి పోలీసుల సమక్షంలోనే దొంగ ఓట్లు- వేసుకున్నారని మాజీ మంత్రి అంబటి వ్యాఖ్యానించారు.

# రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి



హైదరాబాద్: రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని... మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు.. అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మన దగ్గర అమ్రాబాద్, కవ్వాల్ -టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళుతున్నారని సీఎం అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వే చేపట్టాలని సీఎం సూచించారు. కలెక్టర్లు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో పెద్ద నగరమైన వరంగల్‌లో జూ ను ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు సీఎం ఆర్ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలని సీఎం సూచించారు. అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల విషయంలో అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీఎం సూచించారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులను సాధ్యమైనంత త్వరగా సాధించాలన్నారు. అడవుల్లో వన్య ప్రాణుల సంరక్షణ, వాటి కదలికలను గమనించేందుకు ఏర్పాటు- చేసిన కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలని సీఎం ఆదేశించారు. అటవీ శాఖలో అధికారుల కొరతపైనా సీఎం ఆరా తీశారు. రాష్ట్రానికి తగిన సంఖ్యలో ఐఎఫ్ఎస్ అధికారుల కేటాయింపుపై కేంద్రంతో సంప్రదించాలని సీఎస్‌కు సూచించారు.

అటవీ శాఖలో ప్రమోషన్లు... ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖలో ఉత్తమ పని తీరు కనబర్చుతున్న వారికి అవార్డులను ఇచ్చే ప్రక్రియను పునరుద్ధరించాలని సీఎం సూచించారు. సమీక్షలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, పీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఎలుసింగ్ మేరు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

హైదరాబాద్: తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

# మంత్రి పదవిపై మరోమారు రాజగోపాల్ కస్సుబుస్సు

నల్గొండ: మంత్రి పదవి విషయంలో తనకుకావాలనే అన్యాయం చేయడంపై మరోమారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీనేతల తీరుపై విమర్శలు గుప్పించారు. కేబినేట్‌లో ఇద్దరు అన్నదమ్ములకు పదవులు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నవారు, పార్టీలో ఇద్దరు ఉన్నారని ముందు తెలియదా అని కూడా ప్రశ్నించారు. మంత్రి పదవి విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మునుగోడు మండలం ఎలగలగూడెంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యంతో కలిసి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ గోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తన నియోజకరవ్గం మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే తనకు అన్యాయం జరిగినట్లేనని రాజ్ గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనకు అన్యాయం జరిగితే ఫర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని.. గత ప్రభుత్వానికి చెప్పానని.. ఈ ప్రభుత్వానికి కూడా చెబుతున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తానని మాట ఇచ్చింది, మంత్రి పదవి ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ.. అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దని కోరారు. తనకు మంత్రి పదవి ఇస్తామన్నమాట ఆలస్య మైందని.. సమీకరణాలు కుదరటం లేదని ఇప్పుడు ఎందుకు అంటున్నారని ప్రశ్నించారు. తనకు మంత్రి పదవి ఇవ్వడం ఎందుకు కుదరటం లేదు.. ఆ సమీకరణలు రాకుండా ఎవరడ్డుకుంటున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తనను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకునే సమయంలో మంత్రి పదవి ఇస్తాననే తీసుకున్నారని గుర్తుచేశారు. అప్పుడు తాము ఇద్దరం అన్నదమ్ములం కాంగ్రెస్‌లోనే ఉన్నామని తెలియదా అని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో మంత్రి పదవి ఇస్తానని రెండోసారి హామీ ఇచ్చారని.. అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీలో తాము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని గుర్తులేదా అని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య.. ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా కొంతమంది నేతల పరిస్థితి ఉందని విమర్శించారు. తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు కదా అని ప్రశ్నించారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండటం తప్పా అని నిలదీశారు. ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమేనని, ఇద్దరం గట్టి వాళ్లమేనని.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని ప్రశ్నల వర్షం కురిపించారు. మంత్రి పదవి ఇవ్వడానికి ఆలస్యమైనా సరే తాను ఓపిక పడుతానని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చారు.. ఇచ్చినప్పుడు ఇవ్వండి. ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా? లోక్‌సభ ఎన్నికల్లో రెండోసారి హామీ ఇచ్చినప్పుడు తెలియదా? అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి? ఆలస్యమైనా సరే ఓపిక పడుతున్నా? అని అన్నారు.

## నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం




హైదరాబాద్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-తో పాటు- ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు-సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీ-సులో కేటీ-ఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీ-సులో వెల్లడించారు.

ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీ-సులో కోరారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు
### స్థిరంగా వెండి ధరలు

న్యూఢిల్లీ:దేశంలో పసిడి మంగళవారం ఉదయం నాటికి స్వల్పంగా తగ్గాయి. పెరిగినప్పుడు వేలల్లో పెంచుతున్న వారు తగ్గించేప్పుడు వందల్లో మమ అనిపిస్తున్నారు.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 760 తగ్గి రూ. 1,02,420కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.93,890 వద్ద నిలిచింది. వెండి ధరలు మాత్రం స్థిరంగా ఉండి, ఢిల్లీలో కిలోగ్రాము వెండి రూ.1,16,900 స్థాయిలో ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరల్లో మార్పులు ఉన్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) ధర రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి
(1 కిలో) రూ. 1,26,900గా నమోదైంది. విజయవాడలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి రూ. 1,26,900గా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి రూ.1,26,900గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి రూ.1,16,900గా నమోదైంది. ఈ ధరలు ఢిల్లీతో పోలిస్తే కొన్ని నగరాల్లో స్వల్ప వ్యత్యాసాలను చూపిస్తున్నాయి.

వెండి ధరలు హైదరాబాద్, విజయవాడ, చెన్నైలలో ఢిల్లీ కంటే ఎక్కువగా ఉన్నాయి. బంగారం ధరలు ఇటీవల ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయిలకు చేరినప్పటికీ, మంగళవారం స్వల్పంగా తగ్గుదల నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా డాలర్ బలపడటం, పెట్టుబడిదారులలో కొంతమంది లాభాలను బుక్ చేసుకోవడం కారనంగా చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు స్పాట్ గోల్డ్ రేట్లపై ఆధారపడి ఉంటాయి.

డాలర్ బలపడటం వల్ల బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై అంచనాలు కూడా ఈ తగ్గుదలకు దోహదపడ్డాయి. భారతదేశంలో శ్రావణమాసం, పండుగ సీజన్ సమీపిస్తున్నప్పటికీ, కొంతమంది కొనుగోలుదారులు ధరలు మరింత తగ్గే అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. దీని వల్ల డిమాండ్ తాత్కాలికంగా తగ్గింది. వెండి ధరలు స్థిరంగా ఉండటం దీని పారిశ్రామిక వినియోగం, స్థిరమైన డిమాండ్‌ను సూచిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం బంగారం ధరలు ఈ ఏడాది చివరిలో మరింత పెరిగే అవకాశం ఉంది.

# అంటువ్యాధులకు తోడు జ్వరాలు
## భయంతో ఆస్పత్రులకు పరుగు

ఏలూరు: వర్షాల సీజన్ కావడంతో ప్రజలకు అంటువ్యాధులు తప్పడం లేదు. దీనికితోడు ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రజల జ్వరాలతో బాధపడుతున్నారు. వైరల్ ఫీవర్‌తో పాటు మలేరియా కూడా విజృంభిస్తోంది. నిగత కొద్దిరోజుల నుంచి అనేక గ్రామాల్లో దగ్గు, జలుబులు తీవ్రరూపం దాల్చడమే కాకుండా చాలా మంది జ్వరాల బారిన పడుతున్నారు. అధికారులు వైరల్ ఫీవర్‌లుగా పేర్కొంటున్నప్పటికీ లక్షణాలు మాత్రం మలేరియా, టైఫాయిడ్‌లను పోలినట్లుగానే
ఉంటున్నాయి. జ్వరాలు జనాన్ని భయానికి గురిచేస్తున్నాయి. వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తున్నప్పటికి పారిశుధ్య సమస్య కారణంగా వైరల్ జ్వరాలు విభృంభిస్తున్నాయంటున్నారు. వాతావరణంలో వేడితీవ్రత తగ్గకపోవడం అలాగే వర్షాల కారణంగా నీరు నిలిచి ఉంటున్నందున ఈగలు, దోమలు వృద్ది చెందిన వైరల్ జ్వరాలతో పాటు డయేరియా లాంటి రోగాలు విస్తరిస్తున్నాయంటున్నారు. అలాగే జ్వరాలకు తోడుగా దగ్గు, జలుబు
కూడా సాధారణ ప్రజానీకాన్ని సతమతం చేస్తోంది. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుండడంతో ప్రైవేట్ ఆస్పత్రులకు జ్వర బాధితులు క్యూ కడుతున్నారు. వైద్య,ఆరోగ్యశాఖ రక్త పరీక్షల నమూనా శిబిరాలను సైతం చేపట్టింది. వరద ప్రాంతంతో పాటు పలు గ్రామాల్లో దోమల మందులను పిచ్‌కారి చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం లాంటి చర్యలను చేపడుతున్నప్పటికి పారిశుధ్య సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. మురికి కాలువలతో పాటు గుంతల్లో నిలిచిపోయిన నీటికారణంగా ఈగలు, దోమలు తీవ్రంగా ప్రబలుతున్నాయంటున్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత లోపంతో కూడా జ్వరాలు తీవ్రంగా విస్తరించడానికి కారణమవున్నాయని వైద్యాధికారులు పేర్కొంటున్నారు.

ఉదయం



## లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



లోక కల్యాణార్థం పంచమఠాలలో విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిపించారు. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు.

ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి.

కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి.కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి.కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం. విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి.ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపిస్తున్నారు.

## దేవస్థానం అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయండి ..

**సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే అధికారులకు ఆదేశం**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రసాదం స్కీం కింద దాదాపు 50 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు సంబంధిత అధికారులతో మైదుకూరు శాసనసభ్యులు శ్రీ పుట్ట సుధాకర్ యాదవ్ గారు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.సోమవారం గౌరవ మైదుకూరు శాసనసభ్యులు శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి నేతృత్వములో బ్రహ్మంగారి మఠం నందలి ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయినటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం, ఈశ్వరి దేవి మఠము, కక్కయ్య స్వామి మఠము, పోలేరమ్మ గుడి, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గారు నివసించిన నివాసము అదే విధంగా మఠము నందలి రోడ్ల విస్తరణకు కేంద్ర ప్రభుత్వమునకు సంబంధించిన ప్రసాదం స్కీము క్రింద ప్రతిపాదనలు పంపించుటకు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు మరియు టూరిజం శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. దీని యొక్క ప్రధాన ఉద్దేశం ఏమిటంటే బ్రహ్మంగారి మఠం నందు ఉన్న రోడ్లు, దేవాలయాలు అభివృద్ధి పరచుటకు అవసరమైన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేయడం వెంటనే జరిగిపోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో భక్తుల సౌకర్యార్థం వసతి గృహాల నిర్మాణం, కళ్యాణకట్ట, గ్రానైట్ ఫ్లోరింగ్, లడ్డు మరియు ప్రసాదం కౌంటర్ల ఏర్పాటు, భక్తుల క్యూ లైన్ ఏర్పాటు, మాడ వీధుల అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణం అలాగే నాలుగు రోడ్ల కూడలి అభివృద్ధి, మఠం సెంటర్ నందు విద్యుత్ దీపాల ఏర్పాటు, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నివాస గృహ పునరుద్ధరణ అలాగే స్వామివారి చరిత్రను తెలియజేస్తూ మ్యూజియం ఏర్పాటు అలాగే పోలేరమ్మ గుడికి రోడ్డు నిర్మాణ తదితర అభివృద్ధి కార్యక్రమాలకు దాదాపు 50 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపుటకు సమీక్ష నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ డిప్యూటీ ఇంజనీరు శ్రీనివాస్ గారు, బ్రహ్మంగారిమఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, ఈశ్వరి దేవి మఠం ఈవో జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి, సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి, ఎస్ ఆర్ శ్రీనివాసులు, పూజా శివ మరియు పాల్గొనడం

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు




**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**

దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నాట్య స్కూల్ ఆఫ్ కూచిపూడి, సికింద్రాబాద్ వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో వినాయక కౌత్వం, ఆనంద నర్తన గణపతిం, అయిగిరి నందిని, శివ తాండవ స్తోత్రం, శివ లీలలు, శివ పార్వతి కల్యాణం తదితర గీతాలకు మనస్విని, శ్రీజ, శరణ్య, కావ్య, హిమబిందు, సంప్రీతి, సంయుక్త, సహస్ర తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## ప్రతిభ కనబరిచిన వారికి సన్మానము

**ఉదయం న్యూస్ వనపర్తి**




తేదీ 11 8 2025 సోమవారం వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి సన్మానము మరియు వి షాల్ ఓవర్ కం ట్రస్ట్. సంస్థ ద్వారా బీటెక్ విద్యార్థికి లాప్టాప్ ఉన్నంత చదువులకు ఎస్పీ విద్యార్థికి ప్రధానం చేయడం జరిగిందిసోమవారంఎస్పి కార్యాలయంలో విశ్వకర్మ ముద్దుబిడ్డ రావుల గిరిధర్ చేతుల మీదుగా పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నుండి ప్రతిభా పురస్కారం అందుకున్న విశ్వకర్మ బై రోజు చంద్రశేఖర్ ని మరియు అగ్రికల్చరల్ బీటెక్లో ఆరు గోల్డ్ మెడల్స్ సాధించిన భార్గవిని సన్మానించడం జరిగింది. రావుల గిరిధర్ సార్ వాళ్ళ ట్రస్ట్ నుండి గన్నోజు రవికుమార్ బిటెక్ చదువుతున్న కుమార్తెకు సార్ లాప్టాప్ అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో %ఎజుబౌా% జిల్లా అధ్యక్షులు మారోజు తిరుపతయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ బోరోజు యాదగిరి మాజీ కౌన్సిలర్ బ్రహ్మం. సుగుణ బ్రహ్మం సార్ బై రోజు శ్యాంసుందర్ రమేష్ రామ్మోహన్ శ్రీనివాస చారి ఈశ్వరా చారి తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## పదవి విరమణ చేసిన హెూంగార్డ్ జి. వెంకటేశం కు ఘనంగా వీడ్కోల కార్యక్రమం

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

సిద్దిపేట జిల్లాలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన హెూంగార్డ్ జి. వెంకటేశం, ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ అభినందించి మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. పోలీస్ డిపార్ట్మెంట్లో హెూంగార్డుగా సుదీర్ఘంగా అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినాడని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పేర్కొన్నారు. ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన హెూంగార్డ్స్ సేవలు వినియోగించుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కార్తీక్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లా హెూంగార్డు సంఘం అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉదయ్ భాస్కర్, మరియు సహచర హెూంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ కడపజిల్లా లో కనుమరుగయ్యే నా...?

### ప్రజల అభిప్రాయాలు అవసరం లేదా...?

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




అన్నమయ్య జిల్లా లో బద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం కలపడం చాలా. అన్యాయం ఎప్పటినుండో కడప జిల్లా లో నే .మా అసెంబ్లీ నియోజకవర్గం కలిసి ఉండేది. .అలాంటిది ఈరోజు బద్వేలు ను అన్నమయ్య జిల్లాలో కలపడం చాలా హేయమైన చర్య . ఎప్పటినుండో కడప బద్వేలు ప్రాంతాల ప్రజలు కు అను కులమైన ప్రాంతం. అలాంటిది ఈరోజు బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గం

అన్నమయ్య జిల్లాలో కలపడం చాలా అన్యాయమే.

ఇప్పటికిప్పుడు ఇంత అవసరం ఎందుకు వచ్చింది వీళ్ళకు

గత ప్రభుత్వం . జిల్లాలను విభజించింది కదా. జిల్లాలో తో పాటు నియోజకవర్గాలు ఏర్పాటు చేసింది కదా మళ్లీ నియోజకవర్గాలను మార్చి మార్చి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది. ఇలా మార్చడం ఎవరికి మేలు జరుగుతుంది అని.

ఇలా వీళ్లు నియోజకవర్గ లను తికమక్కగా మార్చి. బద్వేల్ ప్రాంతం ప్రజలు మనసులను

సెంటిమెంట్ ను గమనించకుండా ఈ నియోజకవర్గాన్ని తీసుకువెళ్లి అన్నమయ్య జిల్లాల్లో కలపడం బద్వేల్ ప్రాంతంలో ప్రజలకు మింగుడు పడడం లేదు. గత ప్రభుత్వం కూడా బద్వేల్ ప్రాంతం ప్రజల సెంటిమెంట్లు గౌరవించి . కడప జిల్లా నుండి బద్వేల్ ప్రాంతాన్ని విడదీయకుండా. కడప జిల్లా కిందే ఉంచింది. అలాంటిది.

రేపటి నుండి బద్వేల్ ప్రాంతవాసులకు కడప జిల్లా బదులు అన్నమయ్య జిల్లా గా మార్పు .

మాకు చాలా బాధగా ఉంటుంది..

ప్రతి ఒక్కరు మా సెంటిమెంట్ గౌరవించవలసిందిగా కోరుచున్నాము. కడప బద్వేలు విడదీయుని ప్రాంతాలు. అలాంటిది మమ్మల్ని ఇబ్బంది పెట్టకండి. బద్వేల్ ప్రాంత వాసులకి కడప కి ఉన్న అనుబంధం అలాంటిది. అందుకే బద్వేలు నియోజకవర్గం అన్నమయ్య జిల్లాలో కలపకండి. మా నియోజకవర్గం కడప జిల్లాలోనే ఉంచండి.

రేపటి రోజున ప్రతి విషయంలో మనకు అడుగడుగునా. ఎన్నో సమస్యలు కలగవచ్చు. ప్రతి చిన్న సంతకానికి ఎంత దూరం వెళ్లాలి ఎక్కడికి వెళ్లాలి. అనే ఆలోచన కు మీ మెదడుకు పదును పెట్టండి. మీ ఆలోచనకు కార్యరూపం దాల్చండి.

దీపం ఉండగానే ఇంటిని చక్కదిద్దుకుందాం.

కడప జిల్లా అనే పేరు నుండి మమ్మల్ని వేరు చేస్తున్నారు.

అలా వేరు చేయకుండా ఉండాలంటే మనమందరం ఇప్పుడే

కలిసికట్టుగా పోరాడాలి. భవిష్యత్తు తరాలకు ఇబ్బంది కలగకుండా మన ప్రాంతాన్ని మన నియోజకవర్గాన్ని కడప జిల్లా లలో ఉండాలని. మనమందరం మన గళం వినిపిద్దాం.. రండి కదలి రండి మీ ఆలోచనకు పదును పెట్టండి ఓ మేధావులారా ఒక్కడి గా మొదలుపెడదాం ఒంటరిగా ముందుకు వెళ్దాం. ఉద్యమంల ఎగసి పడదాం. మన నియోజకవర్గాన్ని మన కడప జిల్లాలో ఉండాలని పోరాడుదాం. పోరాడితే పోయేదేముంది మహా అయితే మన నియోజకవర్గాన్ని మన కడప జిల్లాలో ఉండేలా సాధిస్తాం. ఆనాడు మద్రాసు నుండి మనల్ని మన ఆంధ్రకు బలవంతంగా పంపారు. మొన్న తెలంగాణ నుండి తరిమి కొడితే ఆంధ్రాలో పడ్డాం. నేడు కడప నుండి బద్వేల్ నియోజకవర్గం ని.

మనకు తెలియకుండానే మనల్ని. విడదీస్తున్నారు.

మన అభిప్రాయాలు సేకరించకుండానే మనల్ని నడ్డి మీద తన్ని అన్నమయ్య జిల్లాల్లో కలపాలని చూస్తున్నారు. అలాగే రేపు అన్నమయ్య జిల్లాలో వద్దంటే మన బ్రతుకులు ఎక్కడికి.

రాష్ట్రానికి రాజధాని లేదు.

మనకు జిల్లా లేకుండా పోతుంది . అందుకే. ఆలోచించండి...... సోదరి సోదరులారా...మేధావులు. ప్రజా సంఘాలు. రాజకీయ నాయకులు. విద్యావంతులు ఉద్యోగులు నిరుద్యోగులు కర్షకులు కార్మికులు రైతులు వ్యాపారస్తులు విద్యార్థులు రచయితలు కవులు కళాకారులు ప్రెస్ రిపోర్టర్లు ఉద్యమకారులు.

ప్రజా నాయకులులారా పార్టీ ఇన్చార్జిల్లారా ఈ విషయంలో పక్షపాతం లేకుండా ఆలోచించండి. మీరు ఏ పార్టీ వాళ్ళైనా సరే మనము అందరం బద్వేలు వాసులం... కుల మతం భేదం లేకుండా.. ఆలోచించండి.....

అందరూ ఆలోచించండి మీ ఆలోచనలు ఆచరణలో పెట్టండి.

## అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు నిలబెట్టాలనే లక్ష్యం నాది.






**ఉదయం న్యూస్ వనపర్తి**

కొరవడిన వసతుల కల్పన కోసం ఆరోగ్యశాఖమంత్రికి లేఖ వ్రాస్తా. క్రిటికల్ కేర్ సెంటర్(అత్యవసర వైద్య సేవలు)ను పరిశీలించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి .

జిల్లా కేంద్రములో క్రిటికల్ కేర్ సెంటర్ (అత్యవసర వైద్య సేవల విభాగం)నిర్మాణం,ఆధునిక పరికరాలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి పరిశీలించారు.

ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ

ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సామాన్య పేద ప్రజలకు వైద్యం అందాలన్న సదుద్దేశ్యంతో ఆనాడు కె.సి.ఆర్ మండల స్థాయి,జిల్లా స్థాయి ఆసుపత్రులు అధునాతనమైన పరికరాలతో ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.

అందులో భాగంగానే జిల్లా కేంద్రంలో నా హాయంలో 17కోట్లతో క్రిటికల్ కేర్ సెంటర్ (అత్యవసర వైద్య సేవల విభాగం)అధునాతన పరికరాలతో మంజూరు చేయించాము అని అన్నారు ఇట్టి నిర్మాణం,ఎక్విప్మెంట్లు గూర్చి ఏ.ఈ సాదిక్,కాంట్రాక్టర్ చంద్రమోహన్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు .దాదాపు సమకురీనాయని వారు తెలిపారు.

ఈ క్రిటికల్ కేర్ సెంటర్ లో 50బెడ్సులో ఒకేసారి 50మందికి అత్యవసర వైద్య సేవలు అందుతాయి అని అదేవిధంగా 25 ఇంటెన్సివ్ కేర్ యూనిట్(%×.జ.ఖ%) బెడ్స్ తో వైద్యం అందిస్తారని నిరంజన్ రెడ్డి తెలిపారు. టి డయాగ్నిటిక్ హబ్

ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించాలని 2కోట్ల 40లక్షలతో సి.టి స్కాన్ ఏర్పాటు చేశామని ఇందులో 135 పరీక్షలు నిర్వహించడానికి టి డయాగ్నటిక్ హబ్ సెంటర్ మంజూరు చేసి సేవలు అందిస్తున్నామని అన్నారు.ఇందులో 30,40పరీక్షలు నిర్వహించడం లేదని తెలిసిందని ఇట్టి విషయములో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి మెరుగైన పరీక్షలు నిర్వహించాలని సూచించడం జరిగిందని అదేవిధంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కొరవడిన వసతుల,సేవల గూర్చి వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి లేఖ వ్రాస్తానని తెలిపారు..

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రినీ పరిశీలించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి .

జిల్లా కేంద్రములో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి(మాత శిశు సంరక్షణ కేంద్రం)ను వార్డుల వారిగా కలియ తిరుగుతూ రోగులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు సావధానంగా విని వైద్యులకు పలు సూచనలు చేశారు.

సిబ్బంది రోగులతో ఆప్యాయంగా,వినమరంగా మాట్లాడాలని పరుష పదజాలం వాడరాదని హెచ్చరించారు.

గర్భిణులు,నవజాత శిశువులను ఆప్యాయంగా పలకరించి తల్లుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పి రమేష్ గౌడ్,నందిమల్ల.అశోక్,గంధం.పరంజ్యోతి,విజయ్ కుమార్,ఉంగ్లం. తిరుమల్,నాగన్న యాదవ్,హేమంత్ ముదిరాజ్,చిట్యాల.రాము,సుగూర్.మురళి సాగర్,గులాం ఖాదర్ ఖాన్,జోహెబ్ హుస్సేన్,చిట్యాల.రాము,నీలస్వామి,స్టార్.రహీమ్,హారీఫ్,బాగ్యరాజ్,చంద్రశేఖర్,గోర్ల.ప్రేమ్ కుమార్, సూర్యవంశం.మునికుమార్,బాలరాజు,అలీం,లక్ష్మణ్ గౌడ్,శివ గౌడ్,కుమ్మరి.రామస్వామి,శిరీవాటి.శంకర్,తోట.శ్రీను తదితరులు ఉన్నారు.

# రాహుల్ గాంధీని అరెస్టు చేయడం అప్రజాస్వామికం

## ఎన్నికలపై లేవనెత్తిన సందేహాలు ఆరోపణలకు ఎలక్షన్ కమిషన్ బదులివ్వాలి

## కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఇర్ఫాన్ భాషలి

**బ్రహ్మంగారిమఠం (ప్రొద్దుటూరు) ఉదయం ప్రతినిధి**



దేశంలో గత సార్వత్రిక ఎన్నికలపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన అనేక సందేహాలకు ఆరోపణలకు ఎలక్షన్ కమిషన్ సమాధానం ఇవ్వకపోగా రాహుల్ గాంధీని అరెస్టు చేయడం అప్రజా స్వామికమని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఇర్ఫాన్ భాష విమర్శించారు.ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి పునాది లాంటిదని ఒక్క ఓటు విషయంలోనే సమానత్వం ప్రస్ఫుటంగా కనిపిస్తుందన్నారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన పవిత్రమైన ఓటు బిజెపి అధికార దాహానికి బలి అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దొడ్డిదారిన గెలిచేందుకు బిజెపి ఎన్నికల కమిషన్ నే కలుషితం చేయడం బాధాకరమన్నారు. స్వతంత్ర వ్యవస్థ కాస్త బిజెపి చేతుల్లో కీలుబొమ్మగా మారిందని విమర్శించారు. గత ఎన్నికలలో జరిగిన మోసాలపై అనేక సందేహాలు ఆరోపణలు చేసిన రాహుల్ గాంధీకి సమాధానాలకు స్పష్టమైన బదిలీవ్వాలని డిమాండ్ చేశారు. ఓటు చోరీ గురించి రాహుల్ గాంధీ సవివరమైన ప్రజెంటేషన్ ద్వారా లేవనెత్తిన సందేహాలు ఆరోపణలు సమాధానం ఇవ్వకపోగా కర్ణాటక రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ దిక్కుమాలిన డిక్లరేషన్ ఇవ్వాలని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో చావుతప్పి కన్నులతో పోయిన స్థితిలో బయటపడినా బిజెపి అరచి కాలంలోనే హర్యానా మహారాష్ట్ర వగైరా రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో అనూహ్యంగా అధికార కూటమి గెలవడంలో కూడా ఖచ్చితంగా ఏదో మోసం జరిగిందన్న అనుమానం సామాన్యులకు రావడం సహజం అన్నారు. ఎన్నికల ప్రక్రియలోనే మోసం జరిగితే ప్రజల ఆకాంక్షలకు అర్థం ఏముందన్నారు రాహుల్ గాంధీ ప్రారంభించిన ఓట్ చోర్ క్యాంపెయిన్ ను ఆంధ్రప్రదేశ్లో సైతం కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రతి గడపకు చేరుస్తామని అన్నారు. అధికార దుర్వినియోగం చేసిన ఎన్నికల కమిషన్ వైఖరిని ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు.

# బద్వేల్ కడపజిల్లాలో కనుమరుగయ్యే నా...?

**ప్రజల అభిప్రాయాలు అవసరం లేదా...?**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



అన్నమయ్య జిల్లా లో బద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం కలపడం చాలా. అన్యాయం ఎప్పటినుండో కడప జిల్లా లో నే .మా అసెంబ్లీ నియోజకవర్గం
కలిసి ఉండేది. .అలాంటిది ఈరోజు బద్వేలు ను అన్నమయ్య జిల్లాలో కలపడం చాలా హేయమైన చర్య . ఎప్పటినుండో కడప బద్వేలు ప్రాంతాల ప్రజలు కు అను కులమైన ప్రాంతం. అలాంటిది ఈరోజు బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గంఅన్నమయ్య జిల్లాలో కలపడం చాలా అన్యాయమే. ఇప్పటికిప్పుడు ఇంత అవసరం ఎందుకు వచ్చింది వీళ్ళకుగత ప్రభుత్వం . జిల్లాలను విభజించింది కదా. జిల్లాలో తో పాటు నియోజకవర్గాలు ఏర్పాటు చేసింది కదా మళ్లీ నియోజకవర్గాలను మార్చి మార్చి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది. ఇలా మార్చడం ఎవరికి మేలు జరుగుతుంది అని. ఇలా వీళ్లు నియోజకవర్గ లను తికమక్కగా మార్చి. బద్వేల్ ప్రాంతం ప్రజలు మనసులనుసెంటిమెంట్ ను గమనించకుండా ఈ నియోజకవర్గాన్ని తీసుకువెళ్లి అన్నమయ్య జిల్లాల్లో కలపడం బద్వేల్ ప్రాంతంలో ప్రజలకు మింగుడు పడడం లేదు. గత ప్రభుత్వం కూడా బద్వేల్ ప్రాంతం ప్రజల సెంటిమెంట్లు గౌరవించి . కడప జిల్లా నుండి బద్వేల్ ప్రాంతాన్ని విడదీయకుండా. కడప జిల్లా కిందే ఉంచింది. అలాంటిది.రేపటి నుండి బద్వేల్ ప్రాంతవాసులకు కడప జిల్లా బదులు అన్నమయ్య జిల్లా గా మార్పు . మాకు చాలా బాధగా ఉంటుంది..
ప్రతి ఒక్కరు మా సెంటిమెంట్ గౌరవించవలసిందిగా కోరుచున్నాము. కడప బద్వేలు విడదీయుని ప్రాంతాలు. అలాంటిది మమ్మల్ని ఇబ్బంది పెట్టకండి. బద్వేల్ ప్రాంత వాసులకి కడప కి ఉన్న అనుబంధం అలాంటిది. అందుకే బద్వేలు నియోజకవర్గం అన్నమయ్య జిల్లాలో కలపకండి. మా నియోజకవర్గం కడప జిల్లాలోనే ఉంచండి. రేపటి రోజున ప్రతి విషయంలో మనకు అడుగడుగునా. ఎన్నో సమస్యలు కలగవచ్చు. ప్రతి చిన్న సంతకానికి ఎంత దూరం వెళ్లాలి ఎక్కడికి వెళ్లాలి. అనే ఆలోచన కు మీ మెదడుకు పదును పెట్టండి. మీ ఆలోచనకు కార్యరూపం దాల్చండి.దీపం ఉండగానే ఇంటిని చక్కదిద్దుకుందాం.కడప జిల్లా అనే పేరు నుండి మమ్మల్ని వేరు చేస్తున్నారు.అలా వేరు చేయకుండా ఉండాలంటే మనమందరం ఇప్పుడేకలిసికట్టుగా పోరాడాలి. భవిష్యత్తు తరాలకు ఇబ్బంది కలగకుండా మన ప్రాంతాన్ని మన నియోజకవర్గాన్ని కడప జిల్లా లలో ఉండాలని. మనమందరం మన గళం వినిపిద్దాం.. రండి కదలి రండి మీ ఆలోచనకు పదును పెట్టండి ఓ మేధావులారా ఒక్కడి గా మొదలుపెడదాం ఒంటరిగా ముందుకు వెళ్దాం. ఉద్యమంల ఎగసి పడదాం. మన నియోజకవర్గాన్ని మన కడప జిల్లాలో ఉండాలని పోరాడుదాం. పోరాడితే పోయేదేముంది మహా అయితే మన నియోజకవర్గాన్ని మన కడప జిల్లాలో ఉండేలా సాధిస్తాం. ఆనాడు మద్రాసు నుండి మనల్ని మన ఆంధ్రకు బలవంతంగా పంపారు. మొన్న తెలంగాణ నుండి తరిమి కొడితే ఆంధ్రాలో పడ్డాం. నేడు కడప నుండి బద్వేల్ నియోజకవర్గం ని.మనకు తెలియకుండానే మనల్ని.విడదీస్తున్నారు. మన అభిప్రాయాలు సేకరించకుండానేమనల్ని నడ్డి మీద తన్ని అన్నమయ్య జిల్లాల్లో కలపాలని చూస్తున్నారు. అలాగే రేపు అన్నమయ్య జిల్లాలో వద్దంటేమన బ్రతుకులు ఎక్కడికి. రాష్ట్రానికి రాజధాని లేదు.మనకు జిల్లా లేకుండా పోతుంది . అందుకే. ఆలోచించండి...... సోదరి సోదరులారా...మేధావులు. ప్రజా సంఘాలు. రాజకీయ నాయకులు. విద్యావంతులు ఉద్యోగులు నిరుద్యోగులు కర్షకులు కార్మికులు రైతులు వ్యాపారస్తులు విద్యార్థులు రచయితలు కవులు కళాకారులు ప్రెస్ రిపోర్టర్లు ఉద్యమకారులు.ప్రజా నాయకులులారా పార్టీ ఇన్చార్జిల్లారా ఈ విషయంలో పక్షపాతం లేకుండా ఆలోచించండి. మీరు ఏ పార్టీ వాళ్ళైనా సరే మనము అందరం బద్వేలు వాసులం... కుల మతం భేదం లేకుండా.. ఆలోచించండి.....అందరూ ఆలోచించండి మీ ఆలోచనలు ఆచరణలో పెట్టండి.

# వైయస్సార్ కడప జిల్లా అతిధి జీ(తం)తోభవ...!

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



పుట్టుకకు కారకురాలు తల్లి బ్రతుకుతెరువుకు కారకులు తండ్రి జ్ఞాన కారకులు గురువు.... అలాంటి గురువులు (ప్రభుత్వ జూనియర్ కళాశాల అతిధి బోధకులు) నేడు రాష్ట్రంలో జీతమో రామచంద్ర అంటున్నారు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 500 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. దీనిలో 4,000 మంది కాంట్రాక్ట్ బేసిక్ లెక్చరర్లు (బోధకులు)గా పనిచేస్తున్నారు. వెయ్యి మంది అతిధి బోధకులు (గెస్ట్ ఫ్యాకల్టీ)గా తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్నారు. అతిధి బోధకులకు ఒక గంటకు 150 రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. దీంతో వీరికి మాసానికి రూ.10,000 ముట్టజప్పుతోంది.. ఎంతో ఉన్నత విద్యను అభ్యసించి,నిరుద్యోగాన్ని అనుభవిస్తూ వచ్చిన అతిధి బోధక వృత్తిని గౌరవప్రదంగా నిర్వహిస్తున్న వీరికి కనీసం మున్సిపాలిటీ కార్మికుల(30 వేల రూపాయలు)కు ఇచ్చే జీతాలను కూడా ఇవ్వటం లేదు.. పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన మేము కనీసం మున్సిపాలిటీ కార్మికులకు ఇచ్చే వేతనానికి కూడా అర్హుల%శీ%కామా అని రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే అతిధి బోధకులు వాపోతున్నారు.2019,2020 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని అతిధి బోధకులకు ఇంతవరకు బకాయిలు అందలేదని బోధకులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. కళాశాల ప్రిన్సిపల్ తో సన్నిహితమున్న బోధకులు కొందరు తమ బకాయిలను పూర్తిగా తీసుకున్నారు. ఒక కళాశాలలో ఇద్దరూ అతిధి బోధకులు ఉంటే వారికి అత్యవసర నిధులలో సమానంగా జీతభత్యాలు చెల్లించాలి కానీ రాష్ట్రంలో అలా జరగలేదు. ఇప్పటికీ ఆ రెండు విద్యాసంవత్సరాలకు సంబంధించిన జీతభత్యాలు వీరికి అందని ద్రాక్ష పండు అయింది. అతిధి బోధకులకు ఈ విద్యా సంవత్సరం నుంచి రూ.27 వేలు ఇవ్వాలని ప్రపోజల్ రాష్ట్ర ప్రభుత్వం చేసింది. దాంతో ఇది కూడా అతిధి బోధకులకు నెరవేర లేదు. రాష్ట్ర సచివాలయంలోని ఇంటర్మీడియట్ కమిషనరేట్ కార్యాలయంలోని ఆర్థిక శాఖ దగ్గర ఆ ప్రపోజల్ ఫైలు ఆగిపోయిందని బోధకులు తమ గోడును వెల్లబోసుకుంటున్నారు.రాష్ట్రంలో జూనియర్ కళాశాల బోధకుల పోస్టుల చివరి నోటిఫికేషన్ 2011లో వచ్చిందని వారు గుర్తు చేస్తున్నారు. ఇంతవరకు ఒక నోటిఫికేషన్ కూడా విడుదల కాలేదని తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలోని అతిధి బోధకుల ను గౌరవించి వారికి రావాల్సిన బకాయిలను సత్వరం చెల్లించి, రూ 27,000 జీతం త్వరగా ఇవ్వాలని, నిరుద్యోగుల పాలిట ఆశ దీపమైన నోటిఫికేషన్ త్వరగా విడుదల చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను రాష్ట్రంలోని యావత్ అతిధి బోధకులు ముక్తకంఠంతోఅభ్యర్థిస్తున్నారు. ఇప్పటికైనా అతిధి బోధకుల కష్టాలపై నారా లోకేష్ స్పందించి కష్టాలను తీర్చాలని ఎందరో అతిధి బోధకులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

# పార్లమెంట్ ఆవరణలో ఎంపీల నిరసన.!

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



పార్లమెంట్ ఆవరణలో ఎంపీల నిరసనబిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఎస్ఐఆర్, వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్, ఆర్జేడీ మంగళవారం కూడా నిరసనను కొనసాగించాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో సహా పలువురు ప్రతిపక్ష నేతలు మింతా దేవి, అనే బిహార్ ఓటరు ఫొటోతో ఉన్న టీ షర్టులు ధరించి పార్లమెంటు వెలుపల నిరసన చేపట్టారు. మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, ఇతర ప్రతిపక్ష ఎంపీలు ఈ నిరసనలో పాల్గొన్నారు.

# ఈశ్వరి దేవి ఆలయ నిర్మాణానికి 5 లక్షల విరాళం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

శ్రీ ఈశ్వరీమాత దివ్యమందిర పునఃనిర్మాణమునకు గాను 5,00,000/- అక్షరాలా ఐదు లక్షలు రూపాయలు చెక్ రూపేణా విరాళమును శ్రీ వజ్రాల రాజలింగశాస్త్రి గారు
ధర్మపత్ని శ్రీమతి సీతారామమ్మ గారువీరి కుమారులు డాక్టర్ శ్రీ వజ్రాల శివకుమార్ గారుధర్మపత్ని శ్రీమతి మాధురి గారు, వీరి కుమారులు శివసాయి రామరాజ్, సాయికృష్ణ గార్లు
వీఆర్ఎల్ఎస్ (వజ్రాల రాజలింగశాస్త్రి)మెమోరియల్ న్యూరో హాస్పిటల్, విజయవాడ వారు ఈశ్వరి దేవి మఠం మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శివ కుమార్ శివా స్వాములవారికి తమ విరాళాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరికి వీరి కుటుంబ సభ్యులకు శ్రీ ఈశ్వరి మాత దివ్యా అనుగ్రహం ఎల్లవేళలా కలిగి ఉండాలని వేద ఆశీర్వాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఈశ్వరి దేవి మఠం కార్యక్రమ అధికారి బివి జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగు నివారణ మందుల పంపిణి

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఆత్మకూరు ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్ లో నులి పురుగు నివారణ టాబ్లెట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని ఆశ వర్కర్స్ ప్రశాంతి ఆమె బృందం తగు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సిహెచ్ శివకుమార్. దేవానంద్ సార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వర్షానికి కూలిన ఇల్లు

## తృటిలో తప్పిన ప్రమాదం

**పత్తికొండ /తుగ్గలి నూర్:**



(ఉదయంన్యూస్) ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి తుగ్గలి మండలం రాతన కొత్తూరు గ్రామంలో ఓ ఇల్లు ఒక్కసారిగా కుప్పకూలింది. మంగళ వారం ఉదయం ఇంట్లో వారంతా పొలానికి వెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది. వివరాలిలా.. మండలం రాతన కొత్తూరు గ్రామంలో శేమినా, లాల్ బాషా , వారి కుటుంబసభ్యులు మట్టి ఇంట్లో నివసిస్తున్నారు. రెండు గదులు ఉండగా రెండు రోజులుగా వర్షం కారణంగా ఇంట్లో పొటుకు పెడుతుండడంతో ఇద్దరు పిల్లలు బయట వరండాలో ఆడుకుండడంతో. ఒక్కసారిగా శబ్దం రావడంతో పిల్లలు లేచి బయటకు పరుగులు పెట్టారు. అనంతరం చుట్టుపక్కల వారు అందరూ వెళ్లి చూడగా.. ఇంటి పైభాగం కూలిపోయింది. తమకు ఈ ఇల్లే దిక్కు అని.. ఎమ్మెల్యే స్పందించి తమను ఆదుకోవాలని కోరారు.

# సైన్స్ వింగ్ కళాశాలలో నూతన భవనం వినియోగంలోకి తేవాలి:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కారా?నగడ్డలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల సైన్స్ వింగ్,లోని నూతన భవనంలో సౌకర్యాలు కల్పించి తరగతులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.

మంగళవారం ఈ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న మౌలిక సదుపాయాలు, మరమ్మతు పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా కళాశాల ప్రాంగణంలో ఉన్న స్క్రాప్ తొలగించాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలకు ఎటువంటి మరమ్మతులూ చేపట్టరాదని, వాటన్నింటినీ పూర్తిగా తొలగించాలని అన్నారు.
కళాశాలలో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.15 లక్షలు విద్యార్థులకు టాయిలెట్స్, శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు, తరగతి గదుల్లో అత్యవసర మరమ్మతుల కోసం వినియోగించాలని అన్నారు. ఈ కళాశాలలో ఆరు తరగతులతో కూడిన నూతన భవన నిర్మాణం నాలుగేళ్ల క్రితం ఆగిపోయినందున ఈ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. తరగతులు ప్రారంభించేందుకు అవసరమైన డోర్లు, కిటికీలు, బ్లాక్ బోర్డ్స్, ఫర్నిచర్, బెంచీలు తదితర అవసరాలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నూతన భవనంలో తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.
కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ వెంకటరమణచారి ఉన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# సుద్దులు చెప్పే జగన్ రెడ్డి

**ఉదయం న్యూస్:-**



మద్యం కుంభకోణంఒకటి చాలు దోపిడీలో జగన్ రెడ్డి ఎంతటి నేర్పారో చెప్పడానికి రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని మాత్రమే కాదు వారి ఆర్థికాన్ని కూడా దెబ్బతీసిన అతి పెద్ద మద్యం స్కాం ఇది ప్రముఖ బ్రాండ్లను రాష్ట్రం నుంచి తరిమేసి జగన్ ముఠా దిష్టిలరీల నుంచే అడ్డమైన బ్రాండ్ల మద్యాన్ని కొనిపించి అభాగ్యుల జీవితాలతో మృత్యు క్రీడ లాడింది జగన్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుని వైసిపి నాయకుల ఎన్నికల ఖర్చుకు రూపాయలు 250 నుంచి 300 కోట్లు పంపిణీ చేశారని అక్రమంగా వచ్చిన వందల కోట్లు రూపాయలు మొత్తాన్ని ఇతర రాష్ట్రాలకు హవాలా ద్వారా తరలించారని సిట్ విచారణలో వెల్లడయ్యింది అధికారంలో ఉండి ఇంత నీచానికి పాల్పడతారా ఈ స్థాయిలో వ్యవస్థీకృత నేరం చేయడానికి సిగ్గు అనిపించడం లేదా మద్య మారి చూడు జగన్ రెడ్డికి కఠిన దండనలు పడేలా చూడటమే కాదు బొక్కిన ప్రతి రూపాయిని రెవెన్యూ రికవరీ చట్టంతో ఖజానాకు చేర్చాలి ఆ సొమ్మున గరల మద్యానికి బలైన కుటుంబాల సంక్షేమానికి వినియోగించి బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు గ్రామం తెలుగుదేశం నాయకుడు మిలిటరీ సురేష్ అభిప్రాయపడ్డారు రాష్ట్రానికి ప్రజలకు భారీ ఆదాయ నష్టం చేసిన తీవ్రమైన నేరస్తులు జైలు గదులలో ప్రత్యేక సదుపాయాల కోసం ఇచ్చే పిజిషన్లను స్వీకరించే ముందు కోర్టులు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి అవినీతిపరులైన నేరస్తులకు వారి మోసాల కారణంగా ప్రత్యేక సెల్ ఉండకూడదు కోర్టు ముందు హాజరైన ప్రతి ఒక్కరికి సెక్షన్ కింద రిమాండ్ ఒకేలా ఉంటుంది స్కామ్లలో పాల్గొన్న వ్యక్తులకు ప్రత్యేక ట్రీట్మెంట్ ఇవ్వడానికి వారు దేశభక్తులు కాదు ప్రజాధనం దోపిడీ చేసిన వారు వారికి రాచ మర్యాదలు అవసరం లేదు మద్యం కుంభకోణంలో బిగ్ బాస్ ఎవరు అనేది ప్రజలకు అర్థమయింది విలువలు విశ్వాసనీయతలు అంటూ సుద్దులు చెప్పే జగన్ రెడ్డి సిట్ వెల్లడించిన అంశాలపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని మిల్ట్రీ సురేష్ అన్నారు.

## ప్రజాస్వామ్య పాలన లేక నియంత పాలన.

**కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్డి జ్యోతి ఆగ్రహం**

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



ఇప్పుడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగేది ప్రజాస్వామ్యం పాలన లేక నియంత పాలన అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎన్.డి .విజయ జ్యోతి ఆవేదన వ్యక్తం చేశారు పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నికల నేపథ్యంలో ఈరోజు పులివెందులలో జరిగే ఎలక్షన్ ఓటింగ్ లో ప్రజలను భయభ్రాంతులకు చేసి అధికారంతో ఓటింగ్ రాకుండా ప్రతి బూతులో అధికారం బలంతో రిగ్గింగ్ జరుగుతున్నందున కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డివిజయ జ్యోతి మీడియా ముఖంగా ప్రకటన లో నా వయసు 58 సంవత్సరాలలో ఇలాంటి ఓటింగ్ వ్యవస్థ చూడలేదు
ఇప్పుడే చూడడం ఇప్పుడు మనం ప్రజాస్వామ్యం దేశంలో ఉన్నామా లేదా నియంత పాలనలో ఉన్నామా అంతేకాకుండా గత ప్రభుత్వం ఏమో జడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్ జరగకుండా నామినేట్ మాదిరి నామినేట్ చేసుకున్నారు ఇప్పుడు ఈ ప్రభుత్వం చూస్తే వాళ్ల కంటే భయంకరం మైన పద్ధతిలో చేస్తున్నారు కనీసం ప్రజలకు ఉన్న ఓటు హక్కును సద్వినియోగం చేసుకోకుండా దారుణమైన పరిస్థితుల్లో ఉన్నామా ఇది ఏమన్నా హిట్లర్ పాలననా లేదా ప్రజాస్వామ్య పాలననా ప్రజలు ఎన్నుకున్నది ఇలా పరిపాలన చేయడానికా ఒకవైపు బిజెపి కేంద్ర ప్రభుత్వం ఓట్లను దొంగలిస్తే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఓట్లు వేయకుండా దౌర్జన్యంగా లాక్కుంటున్నారు ఒక ప్రభుత్వం చేసింది మరియొక ప్రభుత్వం వాళ్ల మీద కోపంతో ప్రజల మీద అధికారం చలాయిస్తూ కనీసం వారి ఓటు హక్కు వారి మనో ఇష్టం మేరకు వేసుకోవడం కూడా స్వాతంత్రం ఇవ్వకపోవడం ఎంతవరకు కరెక్ట్ ఇది ప్రజలు చూడకపోయినా భగవంతుడు అన్నీ చూస్తూ ఉంటాడు ఇప్పుడు ఏమి చేయలేకపోయినా తప్పకుండా ఒకరోజు వారు శిక్ష అనుభవించాల్సిందే సగటు ఓటరుగా భారతదేశ ఓటింగ్ విధానం మనసును కలిసివేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఆంధ్రప్రదేశ్ ఓటర్ మహాశయులారా ఒక్కసారి కాంగ్రెస్ పార్టీని ఆంధ్రప్రదేశ్లో గుర్తించండి రాబోయే 2029 ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని అప్పుడు రాజ్యాంగం దాని విలువల గురించి ఆయన సక్రమమైన రీతిలో పెడతారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ షర్మిలారెడ్డి గారు ముఖ్యమంత్రి అయి తీరుతారని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి తెలిపారు

## జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు పర్యటనలు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**





జిల్లా కేంద్రంలోని నాసర్ పుర వార్డు లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేసి లీవ్ లెటర్లో చెక్ చేశారు. ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ రోజు ఏలాంటి కేసులు వస్తాయని ఆరా తీశారు. మెడిసిన్ అందుబాటులో ఉందా సీజనల్ వ్యాధులకు సంబంధించి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి తెలిపారు. కాళ్ల నోపుల ద్వారా ఆసుపత్రికి వచ్చిన రోగితో మాట్లాడుతూ. ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం చేసుకోవాలని రోజు 10 నిమిషాలు వ్యాయామం చెయ్యాలనీ రోగులకు సూచించారు.
అధిక వర్షపాతం వలన చెరువులు పొంగి మత్తడి ద్వారా వెళ్తున్న క్రమంలో రోడ్లపైకి నిరుచేరే పలు రోడ్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిద్దిపేట పట్టణం నుండి లింగారెడ్డి పల్లి మీదుగా చిన్నకొడుకు వెళ్ళే రోడ్ వెంబడి 32 వార్డ్ లో బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా ఉన్నందున ఎర్ర చెరువు మత్తడి దూకి నీరు బ్రిడ్జి నిర్మాణం పూర్తికాక తాత్కాలిక రోడ్ పైన నీరు వెళ్తూ రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉన్నందున అర్ అండ్ బి అధికారులు బ్రిడ్జి నిర్మాణం లో వేగం పెంచాలని నీరు రోడ్ మీదకు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 1వ వార్డ్ లింగారెడ్డి పల్లి తుమ్మల కుంట చెరువు నిండి మత్తడి దూకి రోడ్లపైకి నీరు కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి డిఈ కి తెలిపారు.
సిద్దిపేట పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలోని బస్తి దవాఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అటెండ్ రిజిస్టర్ వెరిఫై చేశారు. ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ తగు సూచనలు చేశారు. మెడిసిన్ సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయా సీజనల్ వ్యాధికు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ను ఆదేశించారు.
సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్పల్లి గ్రామ శివారులోగల
తెలంగాణ సాధారణ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలోని వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ బయట చెత్త చెదారం లోపల ఉడవకుండా ఎక్కడ చెత్త అక్కడనే ఉన్నందుకు ప్రిన్సిపల్ విష్ణు వర్ధన్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజు ఉడవడం తుడవడం చేయకపోతేనే ఇలా చెత్తాచెదారం పేరుకుపోతుందని సిబ్బందిపై ఆగ్రహించి శానిటరీ సిబ్బంది తో దగ్గరుండి శుభ్రం చేయించారు. బయట చెత్తాచెదారం లోపల ఇంత చెత్త ఉంటే సీజనల్ వ్యాధులకు మంచి అడ్డగా మారి విద్యార్థులు రోగాల బారిన పడతారని ఈ మాత్రం తెలియకుండా విధులు ఎలా చేస్తున్నారని ప్రిన్సిపల్ పై మండిపడ్డారు. హాస్టల్ మెయింటెనెన్స్ పై పూర్తి విచారణ జరిపి సమాచారాన్ని తీసుకురావాలని డిఈఓ శ్రీనివాస్ రెడ్డి కి ఫోన్ ద్వారా తెలిపారు. ప్రాంగణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో భోజనశాలను పరిశీలిస్తూ లోపల బండలపై మురికి చేరి జిడ్డు జిడ్డుగా ఉన్నందున ఆగ్రహం వ్యక్తం చేసి వంట సిబ్బందితో దగ్గరుండి శుభ్రం చేసే చేయించారు. వంటగది పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని తరచూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ప్రిన్సిపల్ మాయన్ మార్తా హెచ్చరించారు. పక్కన గల తెలంగాణ సామాజిక గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల యొక్క వంటగదిని పరిశీలిస్తూ ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా వంట సిబ్బందికి తెలిపారు. నంగునూరు మండలంలోని రాజగోపాలపేట గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించారు. అటెండర్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ అందరి డిప్యూటెషన్లో రద్దు చేశామని తెలిపారు. ఓపి రిజిస్టర్ మెడికల్ ఆఫీసర్ మాత్రమే రాయాలని స్టాఫ్ నర్స్ రాస్తూ మెడిసిన్ అందజేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సీజనల్ వ్యాధులకు సంబంధించి అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ను ఆదేశించారు.

## శభాష్ ఏబీఎన్ రాధాక్రిష్ణ...పీ 4 మీద ఎమ్మెల్యేల దందాల మీద కరెక్ట్ గా చెప్పావ్ !

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



సీఎం చంద్రబాబు మీద ఇంత సూటిగా ఘాటుగా హీటెక్కించే రాజకీయ విశ్లేషణ బహుశా ఎవరూ ఇప్పటిదాకా చేసి ఉండలేదేమో. అది కూడా టీడీపీ అనుకూల మీడియా అని ప్రత్యర్థి వర్గం తరచూ ఆరోపిస్తున్న నేపథ్యంలో అదే మీడియా చంద్రబాబు మార్క్ ఐడియాలజీనే ప్రశ్నిస్తోంది.బాబు నాలుగు టెర్ముల ముఖ్యమంత్రిత్వం మీద కూడా నిశిత విమర్శలను ఎక్కు పెడుతోంది. బాబు ఎన్ని సార్లు సీఎం అయినా మారని ఆయన వైఖరిని ఎండగడుతోంది. జనాలు మెచ్చి ఇచ్చిన అధికారం అందుకున్న తరువాత అదే చంద్రబాబు అలవికాని ప్రాజెక్టులను భుజాన కెత్తుకుని పుణ్యకాలం కాస్తా అందులోనే గడిపేస్తూ కోరి ఇబ్బందులలో ఎలా పడుతున్నారో కూడా కళ్ళకు కట్టి చూపింది. ఏబీఎన్ రాధాకృష్ణ అంటే చంద్రబాబుకు అత్యంత సన్నిహితులు అంటారు. కానీ అదే రాధాకృష్ణ తన సొంత మీడియాలో ప్రతీవారం కొత్త పలుకు పేరుతో రాసే రాజకీయ విశ్లేషణలకు మంచి ఆదరణ ఆసక్తి ఉంటుంది. ఎపుడూ టీడీపీ ప్రత్యర్థుల మీదనే తన అక్షర బాణాలను ఎక్కుపెట్టే రాధాకృష్ణ గత కొంతకాలంగా మాత్రం టీడీపీ కూటమి ప్రభుత్వ విధానాలను గట్టిగానే ఎండగడుతున్నారు. అన్నింటికీ మించి చంద్రబాబు బలహీనతలను కూడా బయటపెడుతూ ఆయన పాలనలో లోపాలను ఎత్తి పొడుస్తున్నారు. ఈ వారం ఆయన ఏకంగా పీ 4 పథకం మీద అలాగే ఎమ్మెల్యేల దందాల మీద చేసిన నిశిత విశ్లేషణ కూటమి వర్గాలలో కలకలం రేపుతోంది.

### పీ 4 తో ఏమి సాధిస్తారు :

పేదరికం పూర్తిగా నిర్మూలిస్తామని చంద్రబాబు చెబుతూ కొత్తగా తీసుకుని వచ్చిన పీ 4 కాన్సెప్ట్ మీదనే రాధాకృష్ణ తన తీవ్రమైన విమర్శలను ఎక్కుపెట్టారు. ఇది పూర్తిగా ఆచరణ సాధ్యం కాని పథకం అన్నారు. ఈ పథకంలో బంగారు కుటుంబాలు పేరుతో నిరుపేదల ఎంపిక నుంచే అంతా తప్పుల తడకగా సాగింది అని చెప్పారు. ఇప్పటిదాకా ఏపీలో 11 లక్షల మంది బంగారు కుటుంబాలను ఎంపిక చేస్తే ఏకంగా 26 శాతం మంది అందులో అనర్హులుగా ఉన్నట్లు తేలిందని అన్నారు. మరో వైపు చూస్తే మార్గదర్శులను దత్తత పేరుతో బలవంతం చేస్తున్నారు అని ఆరోపించారు. అసలు సేవ చేసేవారికి ఈ బలవంతాలు ఏమిటి అని నిలదీశారు. తీరా బలవంతం పెట్టిన తరువాత వారు చేసే సేవ ఎలా ఉంటుందో తెలియదా అని కూడా నిగ్గదీశారు.

### రాజకీయంగా ఇబ్బందులే :

ఏపీలో ఎంతమంది పేదలు ఉన్నారో ప్రభుత్వానికి అయినా ఒక స్పష్టత ఉందా అని కూడా మరో ప్రశ్న సంధించారు. తెల్లకార్డులే పేదరికానికి ప్రమాణం అనుకుంటే కోటికి పైగా కుటుంబాలు పేదరికంలో ఉంటాయని పేర్కొన్నారు. అలాంటపుడు కేవలం 11 లక్షల మందినే పేదలుగా నిర్ణయిస్తే మిగిలిన 89 లక్షల మంది కూటమి ప్రభుత్వం పట్ల అసంతృప్తిగా ఆగ్రహంగా ఉండరా అని నిలదీశారు. అదే విధంగా పేదరికాన్ని నిర్దేశించే ప్రమాణం ఏదీ అని ఆయన అడిగారు. ఏ మాత్రం విధానం లేకుండా బంగారు కుటుంబాల ఎంపిక జరిగిందని అందులో బాగా ఉన్న వారు కూడా పేదల జాబితాలో ఉంటే మార్గదర్శులు కొందరు తమ కంటే ఎక్కువ స్థాయిలో ఉన్న వారిని పేదరికం నుంచి బయటపడేందుకు సిద్ధపడడం ఏ రకమైన సంకేతాన్ని పంపుతోందని ప్రశ్నించారు. ఎక్కువగా ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధుల సిఫార్సులతోనే బంగారు కుటుంబాల పేదలు నిర్ణయం అయ్యారని కూడా ఆక్షేపించారు. ఉభయ భ్రష్టంగా ఈ పథకం ఉందని కూడా పేర్కొన్నారు.

### సంపన్న దేశాలలో పేదరికం లేదా :

పేదరికం లేని సమాజం అన్నది ప్రకృతి విరుద్ధం అయిన విషయంగా చెప్పారు. పేదరికమే నిజంగా నిర్మూలన అయితే సంపన్న దేశాలలోనూ పేదరికం ఉంది కదా అని ఎందుకు ఆలోచించడం లేదని అంటున్నారు. పైగా అక్కడ సైతం సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని గుర్తు చేస్తున్నారు. ఇదెక్కడ తద్దినం అని పారిశ్రామికవేత్తలకు ముఖ్యమంత్రి సమావేశాలు మార్గదర్శులుగా వారిని ఉండాలని బలవంతం చేయడం వంటి పోకడలను ప్రశ్నించారు. మూడు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఏపీలో అమలు చేసిన జన్మభూమి పథకానికి పీ 4 కి ఏ మాత్రం సంబంధం లేదని కూడా ఆయన తేల్చేశారు. మార్గదర్శుల ఎంపిక బాధ్యత టీచర్లకు కూడా అప్పగించే స్థాయి దాకా వెళ్ళింది అంటే ఈ పథకం ఏ వైపుగా సాగుతోంది అన్నది ఆలోచించాలని అంటున్నారు. కోరి వ్యతిరేకత తెచ్చుకోవాలని ఆలోచిస్తున్నారా అని కూడా ప్రశ్నించుకోవాలి. ఈ నెల 19న ప్రారంభం అయ్యే పీ 4 ప్రాజెక్ట్ మీద బాబు ఇప్పటికైనా సమీక్షించుకోవాలని అంటున్నారు. ఇక కుటుంబరావు పీ 4 కి పై స్థాయిలో సారధిగా ఉంటూ కలెక్టర్లకు టార్గెట్లు పెడుతున్నారని అన్నారు.

### ఎమ్మెల్యేల దందాలు కూడా :

కూటమి ప్రభుత్వంలో కొందరు ఎమ్మెల్యేలు దారుణంగా తయారు అయ్యారు అని కూడా ఈ విశ్లేషణలో విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్యేల కంటే కూడా అరాచకంగా వ్యవహరిస్తున్నారు అన్న భావన జనంలో బలంగా పెరుగుతోంది. నియోజకవర్గాలలో ఏ పని చేయాలన్నా ఎమ్మెల్యేల అనుమతిని తప్పనిసరి చేశారు అని కూడా ఆయన చెప్పుకొచ్చారు. అధికారుల వద్దకు వెళ్ళినా ఎమ్మెల్యేలతో చెప్పించండి అని అంటున్నారు అంటే ఎమ్మెల్యేల జోక్యం ఏ స్థాయిలో ఉందో అని విమర్శించారు. రెవిన్యూ వ్యవహారాల్లో అయితే అది తారస్థాయిలో ఉంది అని అన్నారు. రియలటర్ల నుంచి చాలా మంది ఎమ్మెల్యేలకు కప్పం కట్టారా అని లబోదిబోమంటున్నారు. పెట్టుబడులు పెట్టేవారికి ఎమ్మెల్యేలు వేధిస్తున్నారని అంటున్నారు. నియోజకవర్గాలకు తామే చక్రవర్తులమని ఎమ్మెల్యేలు కొందరు భావిస్తున్నారు అని కూడా గ్రౌండ్ లెవెల్ రియాలిటీని ఆయన కళ్ళకు కట్టేశారు. ఏడాది దాటిన నేపథ్యంలో కూటమి నాయకులు ప్రజాభిప్రాయాన్ని వెంటనే తెలుసుకోవాలని అంటున్నారు. కొందరు ఎమ్మెల్యేలే ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారు అని ఆయన కుండ బద్దలు కొట్టారు.

### కొసమెరుపు అంటే ఇదే మరి :

ఇదిలా ఉంటే రాధాక్రిష్ణ కొత్త పలుకు మీద ప్రొఫెసర్ నాగేశ్వర్ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. అందులో ఆయన చెప్పేది ఏమిటి అంటే కూటమి ప్రభుత్వం పనితీరు మీద తన లాంటి వారు విశ్లేషణ చేస్తే వైసీపీకి చెందిన పేటీఎం బ్యాచ్ అని కందువాలు కప్పుతారని అదే రాధక్రిష్ణ లాంటి వారు నిజాలు ఉన్నది ఉన్నట్లు రాస్తే ఎలా రిసీవ్ చేసుకుంటారని ప్రశ్నించడం విశేషం. ఆయన ఈ సందర్భంగా రాధాకృష్ణ విశ్లేషణను సైతం మెచ్చుకున్నారు కేవలం ప్రొఫెసర్ నాగేశ్వర్ మాత్రమే కాదు గతంలో టీడీపీ మీద చంద్రబాబు మీద వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన వారు అంతా ఇపుడు రాధాక్రిష్ణ ఆర్టికల్ ని వీడియోలు చేస్తూ ఇప్పుడేమంటారు అంటున్నారు. ఇదే కదా అసలైన ట్విస్ట్ అంటే.

## నెలాఖరులోపు ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించండి!

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



శత్రు ఆస్తులపై తక్షణమే సర్వే చేయించండిఅధికారులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదేశం.తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై కేంద్ర మంత్రి ప్రత్యేక దృష్టి.పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను అభినందించిన కేంద్ర మంత్రి.వచ్చే నెలలో సెపీ కార్యాలయాలను సందర్శించాలని కేంద్ర మంత్రి నిర్ణయందేశవ్యాప్తంగా 12800 శత్రు ఆస్తులున్నాయని వెల్లడించిన అధికారులు.600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని వివరణఎనిమీ ప్రాపర్టీస్ వేలం ద్వారా సర్కార్ కు రూ.107 కోట్ల ఆదాయం.స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈనెలాఖరు ఆగస్టు 31, లోపు పరిష్కరించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. దీంతోపాటు దేశవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న శత్రు ఆస్తుల ఎనిమీ ప్రాపర్టీస్, సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటి వరకు ఎనిమీ ప్రాపర్టీస్ విక్రయాల ద్వారా ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు.
న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయంలో కేంద్ర బండి సంజయ్ స్వాతంత్ర్య సమరయోధులు మరియు పునరావాస విభాగం ఎఫ్ఎఫ్ ఆర్, సీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్షక సిఈ పి, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసంపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సైనిక్ సత్కార యోజన ఎస్ ఎస్ ఎస్ వై, కింద పెండింగ్లో ఉన్న స్వాతంత్ర్య సమరయోధులు, వారిపై ఆధారపడ్డ జీవిత భాగస్వాములు, కుమార్తెల పెన్షన్ కేసుల పరిష్కారంలో సాధించిన పురోగతి వివరాలను సైతం వివరించారు.
ఈ సందర్భంగా ఫ్రీడం ఫైటర్స్, ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పరిష్కారంలో అధికారులు తీసుకున్న చర్యలను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు. పెండింగ్ లో ఉన్న మిగిలిన పెన్షన్ దరఖాస్తులను సైతం వేగవంతం చేసి ఈనెలాఖరు ఆగస్టు 31, లోపు పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వాల నుండి అవసరమైన పత్రాలు అందకపోవడం వల్ల పలు కేసులు పెండింగ్లో ఉన్నాయని అధికారులు పేర్కొనడంతో వెంటనే ఈ విషయంపై రాష్ట్రాలకు లేఖలు పంపాలని స్వాతంత్ర సమరయోధులు, పునరావాస విభాగం జాయింట్ సెక్రటరీని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వాల నుండి పత్రాలను సేకరించి, పెన్షన్ మంజూరును వేగవంతం చేయడానికి ప్రత్యేక బృందాలను రాష్ట్రాలకు పంపాలని కోరారు. శత్రు ఆస్తుల విషయంలో ఉన్న వివాదాలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత విభాగం అధికారులను కేంద్ర మంత్రి కోరారు. అందులో భాగంగా యుద్ధ ప్రాతిపదికన సర్వే, సరిహద్దు
నిర్ధారణ పనులను
పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై పూర్తి వివరాలు అందించాలని కేంద్ర మంత్రి ఆదేశించారు. మరోవైపు పెద్ద సంఖ్యలో శత్రు ఆస్తులు ఉన్న రాష్ట్రాలకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ వెంటనే ఆయా రాష్ట్రాలకు లేఖలు పంపి, సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అలాగే వచ్చే నెలలో సీఈపిఐ, శాఖ కార్యాలయాలను స్వయంగా సందర్శించి పురోగతిని సమీక్షించనున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. ఈ సమావేశానికి జాయింట్ సెక్రటరీ ఎఫ్ఎఫ్ ఆర్, తోపాటు ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్షకుడు ఆర్. ప్రసన్న, అలాగే ఎఫ్ ఎఫ్ ఆర్, విభాగం, సిఈ పి ఐ, కార్యాలయం సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**కంది,సజ్జ,వేరుశనగ పంటల సాగులో వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలి.**

**పిఎంఎఫ్బివై పంటల బీమాకు 14న చివరి తేదీ.**

**మండల వ్యవసాయ అధికారి రవి.**

**మద్దికేర:ఉదయం న్యూస్:**



మండల వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల పట్ల పంటలు సాగు చేసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.మంగళవారం రోజున వ్యవసాయ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంది,సజ్జ,వేరుశనగ పంటలకు సరైన సమయంలో మంచి వర్షాలు కురిసాయని,పంటలు సాగుచేసిన పొలాలలోఎక్కడైనా నీరు నిల్వ ఉంటే నీరు వెళ్ళిన తర్వాత
పొటాష్ ఎకరాకు 15 కేజీలు,యూరియా ఒక 20 కేజీలు పైపాటుగా చల్లవలెనని, అలాగే 13 0 45 ఎకరాకు ఒక కేజీ చొప్పున పిచికారి చేయవలెనని,తెగుళ్లు ఏదన్న ఆశించి ఉంటే బ్లైటాక్స్ అనే మందును లీటర్ నీటికి మూడు గ్రాములు చొప్పున కలిపి వేరు వ్యవస్థ దగ్గర పిచికారి చేసినట్లయితే అన్ని పంటలు మెరుగ్గా ఉంటాయని ఆయన తెలియజేశారు. అదేవిధంగా పత్తి పంటలు రసం పీల్చు పురుగు నివారణకు జవారో 250 గ్రా, ప్రూఫినోఫాస్ 50 శాతం ం ఫిప్రోపాడ్రిన్ 50 శాతం వేసి ఎకరానికి 250 మి.లీ పిచికారి చేస్తే రసం పీల్చు పురుగును సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన రైతులకు తెలియంజేశారం.అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన బీమా పథకం ఈనెల 14వ తేదీన ముగుస్తుందని ఆయన రైతులకు తెలియజేశారు.కావున రైతులందరూ ఈ సూచనలను పాటించాలని మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన టీడీపీ ప్రభుత్వం...

**పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో దౌర్జన్యానికి దిగిన కూటమి..**

**దాడులతో జగనన్న పై ఉన్న అభిమానాన్ని దెబ్బతీయలేరు....**

**రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభంజనాన్ని ఎవరు అడ్డుకోలేరు...**

**వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి ...**

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఆగష్టు 12**

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి మండిపడ్డారు. పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో కూటమి నాయకులు కార్యకర్తలు దౌర్జన్యానికి దిగి, రిగ్గింగ్ కు పాల్పడిందని అన్నారు. ప్రజలకు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే%శీ%దుకు అవకాశం లేకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ దాడులకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసిపి ఏజెంట్లపై దాడి చేసి, వారి వద్ద ఉన్న ఏజెంట్ ఫారం లను చింపివేసి, వైసిపి ఏజెంట్లను బయటకు నెట్టివేయడం అప్రజాస్వామికమని అన్నారు. కూటమి ప్రభుత్వం



అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని మండిపడ్డారు.రాష్ట్రంలోని ప్రజలు కూటమి ప్రభుత్వ దౌర్జన్యాలను గమనిస్తున్నారని,రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.ప్రజలకు జగన్ పై ఉన్న అభిమానాన్ని ఎవరు దెబ్బతీయలేరనీ,వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ప్రభంజనాన్ని సృష్టిస్తారని ఆయన అన్నారు.

# ఎన్ ఎన్ ఆర్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొన్న దారపనేని

**ఉదయం, కనిగిరి - ప్రతినిధి**

రాజధాని అమరావతి లోని మందడం గ్రామంలో మంగళవారం నూతనంగా నర్రా నారాయణ స్థాపించిన ఎన్ ఎన్ ఆర్ రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్రా నారాయణ దారపనేనికి దుశ్శాలవతో సన్మానించి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ చిన్ననాటి, చిరకాల మిత్రులైన నర్రా నారాయణ కనిగిరి ప్రాంతానికి సుపరిచితుడని, నారాయణ వ్యాపార సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, నారాయణ ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గల్లా శ్రీనివాసరావు, వంగా నాగిరెడ్డి, నూతంగి లక్ష్మీనారాయణ, బాల కాయల గోపాలరావు, కనిగిరి, ఉదయగిరి ప్రాంత వాసులు, పలువురు రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు, సన్నిహిత మిత్రులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని నర్రా నారాయణకు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డిని తొలగించాలి.

**విద్యార్థి సంఘ నాయకుల డిమాండ్**

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా కొండాపురం మండలం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డిని తిలగించి రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను నియమించాలని కోరుతూ పి ఎస్ యు ఏ ఐ ఎస్ బి పి డి ఎస్ యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆర్జెడి డాక్టర్ సురేష్ బాబు కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

అనంతరం విద్యార్థి సంఘం నాయకులు సుబ్బరాయుడు జయవర్ధన్ అంకన్న మాట్లాడుతూ ఇన్చార్జి ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి గారు రెగ్యులర్గా మైలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో జరిగిన ట్రాన్స్ఫర్స్ లో కొండాపురం జూనియర్ కళాశాలలో ఎకనామిక్స్ లెక్చరర్ ఉన్నట్లు తప్పుడు సమాచారం అందించే కౌన్సిలింగ్ పూర్తయిన తర్వాత రామకృష్ణారెడ్డి గారు అక్కడ ఇన్చార్జి ప్రిన్సిపల్ గా వెళ్లడం జరిగిందని తెలిపారు. రామకృష్ణారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల అసోసియేషన్ అధ్యక్షులు గా వుంటూ అసోసియేషన్ వ్యవస్థలోని కొంతమందిని కోటరీగా ఏర్పాటు చేసుకొని తనకు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. గతంలో జరిగిన ట్రాన్స్ఫర్స్ లో కర్నూలు జిల్లాకు వెళ్లిన తన పలుకుబడి నువ్వు ఉపయోగించి డిప్యూటేషన్ పై జిల్లాలోని ఎర్రగుంట్ల మైలవరం ప్రాంతాల్లో పని చేయడం జరిగిందని పేర్కొన్నారు. ముందే కొండాపురంలో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ మైలవరం పంపించి మైలవరంలో పనిచేస్తున్న రామకృష్ణారెడ్డి కొండాపురం కు రావడం గనుక అంతర్వేదం ఏమిటో అర్థం కాలేదని అన్నారు. గతంలో ఈయన పైన అనేక ఆరోపణలు ఉన్నాయి కావున విచారణ చేసి డిప్టేషన్ రద్దుచేసి కొండాపురం జూనియర్ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను నియమించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ విషయాలపైన

విద్యాశాఖ మంత్రి, కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు గోపి రాజేంద్ర సురేంద్ర కార్తీక్త, మహేష్, కార్తీక్, సుబ్రహ్మణ్యం, అనిల్, రమణ తరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ఏఐఎస్ఎఫ్ పతాక ఆవిష్కరణ

**పతాకావిష్కరణ చేసిన మహంకాళి సుబ్బారావు**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఆగస్టు 12 :**



అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్) 90వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు ఏఐఎస్ఎఫ్ పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ, ఉద్యమాలలో ఉద్భవించి, పోరాటాల్లో రాటుదేలి సామ్యవాద సామాజ స్థాపన కోసం అవిరళ త్యాగాలతో ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, స్వాతంత్రం మా జన్మ హక్కు అని, భారత జాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12 ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భావించింది అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్రభాగాన నిలిచింది అని అన్నారు. నాటి నుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పదం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుంది అన్నారు. మార్క్సిజం లెనిన్ నిజం తన ఊపిరిగా శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా సెక్యులరి జానీ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం తన కర్తవ్యామని సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ 89 వసంతాలు పూర్తిచేసుకుని 90 సంవత్సరలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి లోకానికి శుభాకాంక్షలు తెలియ చేస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యాయం చేసి పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆ వైపు విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరరావు, మధు మాట్లాడుతూ, ఏఐఎస్ఎఫ్ 90 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ముందుగా నిలబడే సంఘం ఏఐఎస్ఎఫ్ అని వారన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని మరియు విద్యార్థులకు ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకపోవడం వలన పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని తక్షణమే పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ అవకాశాన్ని కల్పించాలని, పాఠశాలలోకి విద్యార్థి సంఘాలను అనుమతి ఇవ్వద్దంటూ విడుదల చేసిన మెమోని తక్షమే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడతామని, విద్యార్థుల సమస్యలను తెలుసుకునే హక్కు విద్యార్థి సంఘాలకు ఉందని. ఇలాంటి మెమోలను తేవడం వల్ల ఈ ప్రభుత్వం నియంత పోకడలకు పోతుందని తక్షణమే మెమోని నిలిపివేయాలని ప్రజాస్వామ్య రాష్ట్రంలో ఇలాంటి మెమోలు ఏమి చేయమని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జగదీష్, గోపి, సాయి శ్రీనాథ్, జాన్సన్ బాబు, అశోక్, గోపికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే వైసిపి నిరాధార ఆరోపణలు

**బిజెపి నేత హనుమంత్ యాదవ్ వెల్లడి**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఆగస్టు 12 :**

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలలో వైఎస్ఆర్సీపీ ఓటమి చెందటం ఖాయం అని పల్నాడు జిల్లా బీజేపీ నేత హనుమంత్ యాదవ్ అన్నారు. ఓటమి భయంతోనే వైఎస్ఆర్సీపీ నాయకులు కూటమి నాయకులు పై లేని పోని ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు.అంబేద్కర్ రాజ్యాంగం పులివెందులలో అమలులోకి వచ్చే సరికి, రాజారెడ్డి రాజ్యాంగాన్ని గత 5 సంవత్సరాలు అమలు చేసిన నాయకులకు నిద్ర పట్టటం లేదని ఆరోపించారు. అంబేద్కర్ రాజ్యాంగం ను పులివెందులలో అమలు చేసి ఎస్టి, ఎస్సీ, బిసి, మైనార్టీలకు అధికారాన్ని పంచటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.



# ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి

**... జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు. మహిళల భద్రత కోసమే శక్తియాప్.**

**కర్నూలు జిల్లా...**

శక్తి యాప్ మార్చి 8న ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు జిల్లాలో 14,137 మంది శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకున్నారని ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న ప్రతి మహిళ శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని రిజిస్టర్ చేసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు మంగళవారం తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112, ఎస్ ఓ ఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. మహిళలకు పోలీసులు అత్యవసర సహాయం అందించేందుకు శక్తి యాప్ పనిచేస్తుందన్నారు. శక్తి యాప్ 7993485111 నెంబర్ కు మహిళలు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్ స్పం దించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటారన్నారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం శక్తి టీములను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. శక్తి టీములను జిల్లాలో జిల్లా హెడ్ క్వార్టర్ టీముతో సహా కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ల పరిధిలో మొత్తం 5 శక్తి టీములను ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో టీములో ఇద్దరు మహిళలు, 4 గురు పురుషులతో కలిపి మొత్తం 6 గురు పోలీసులు ఉంటారన్నారు. ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిని గుర్తించి చర్యలు తీసుకోవడం కోసం ప్రత్యేక హాట్ స్పాట్లను గుర్తించి అక్కడ ఈ టీములు పనిచేస్తూ ఉంటాయన్నారు.ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు వీడియోల ద్వారా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కల్పిస్తున్నారన్నారు.పాఠశాలల్లో, ఇంటర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు, ప్రేమ మోసాలు, సోషల్ మీడియా ప్రభావం, సైబర్ క్రైమ్, విద్యా ప్రాధాన్యత వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.చైల్డ్ లైన్ 1098 కు గాని, డయల్ 112 కి గాని , సైబర్ నేరాల నివారణ కోసం డయల్ 1930 నెంబర్లకు ఫోన్ చేసి సహాయం కోసం సంప్రదించాలన్నారు. శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ లో కానీ , వాట్సప్ నెంబర్ 7993485111 నెంబర్లో కానీ సంప్రదించవచ్చున్నారు. జిల్లా పోలీసు కార్యాలయం, కర్నూలు.

# మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ఆరాధన సప్తరాత్రోత్సవాలలో భద్రత ఏర్పాట్లు పరిశీలించిన ....

**కర్నూలు జిల్లా ...**

జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు.కర్నూలు జిల్లా మంత్రాలయంలో కొలువైన శ్రీ రాఘవేంద్ర స్వామి 354 వ సప్తరాత్రోత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన మహా రథోత్సవంలో జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు పాల్గొన్నారు.పూజలు నిర్వహించారు. ఫాల్కన్ వాహనం , డ్రోన్ కెమెరాలు, బాడీ ఒన్ కెమెరాలు, సిసి కెమెరాల వంటి తదితర భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పీఠాధిపతి తో జిల్లా ఎస్పీ గారు మాట్లాడారు . పీఠాధిపతి జిల్లా ఎస్పీ గారిని ఆశీర్వదించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దాదాపు 315 మంది పోలీసు బలగాలతో ఉత్సవాలలో భద్రత ఏర్పాట్లను ఏర్పాటు చేశామన్నారు. అనంతరం శ్రీమఠంలో క్యూ లైన్, దేవాలయ ప్రాకారం, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రాఘవేంద్రస్వామి మహారథోత్సవం సజావుగా జరగుతుండడం పట్ల జిల్లా ఎస్పీ గారు సంతృప్తి వ్యక్తం చేశారు .జిల్లా ఎస్పీ గారి తో పాటు ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజమూర్తి , మంత్రాలయం సిఐ రామంజులు , స్పెషల్ బ్రాంచ్ ఎస్సై వేణుగోపాల రాజు, మంత్రాలయం ఎస్సై శివాంజల్, శ్రీ మఠం అధికారులు ఉన్నారు.జిల్లా పోలీసు కార్యాలయం కర్నూలు

# కౌతాళం పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.

నేర నియంత్రణ కు చర్యలు తీసుకోవాలి.పోలీసు స్టేషన్ రికార్డులను పరిశీలించిన ... జిల్లా ఎస్పీ.కౌతాళం పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.సైబర్ నేరాల పై, మహిళ చట్టాల పై, నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు. జిల్లా ఎస్పీ గారితో పాటు కౌతాళం సిఐ ఎన్. అశోక్ కుమార్ ఉన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం – కర్నూలు

# పెద్ద తుంబళం పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన %ా% కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.

**కర్నూలు జిల్లా%**

శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణ కు చర్యలు తీసుకోవాలి.విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలి.పెద్ద తుంబళం పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను, రికార్డుల గదిని, ఫిర్యాదుల విభాగంను పరిశీలించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణ కు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ గారితో పాటు పెద్ద తుంబళం ఎస్సై మహేష్ కుమార్ , పోలీసు సిబ్బంది ఉన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం – కర్నూలు.

# అంతర్జాతీయ క్రీడల్లో మెరిసిన వనపర్తి జిల్లా పోలీసు ఆణిముత్యం



**ఉదయం న్యూస్ వనపర్తి**

వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో –బంగారు పథకాలు సాధించిన హెడ్ కానిస్టేబుల్ సన్మానించిన ఎస్పీ తెలంగాణ పోలీసు వాటర్ స్పోర్ట్స్ విభాగానికి కోచ్ గా సేవలు ప్రతిభ ఉన్న క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహిస్తాము జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఐపీఎస్.,ప్రతిభ గల పోలీసు క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.అంతర్జాతీయ స్థాయి క్రీడలలో జులై నెలలో అమెరికా అలబామాలో నిర్వహించిన వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వనపర్తి జిల్లా చెందిన ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ పసుపుల కృష్ణారావు %ూా=ఎజ%–2077 2 బంగారు పతకాలను సాధించాడు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆయనను పూలమాల శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లా పోలీసు సిబ్బందికి తమ విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను మరియు వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా మరియు నూతనత్తేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి క్రీడాలలో పాల్గొనడానికి అనుమతిస్తూ ప్రోత్సహిస్తూన్నామని పేర్కొన్నారు.వనపర్తి జిల్లా ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్, పసుపుల కృష్ణారావు అమెరికాలో గోల్డ్ మెడల్ సాధించాడు. వివరాల్లోకి వెళితే.. జిల్లా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పసుపుల కృష్ణారావు హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ తెలంగాణ పోలీసు వాటర్ స్పోర్ట్స్ విభాగానికి కోచ్ గా ఉన్నాడు.అమెరికా అలబామాలో నిర్వహించిన వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ స్పోర్ట్స్ విభాగం తరపున ఇండోర్ రోయింగ్ గేమ్ 50 సంవత్సరాల విభాగంలో ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ ఆటలో 80 దేశాల నుంచి 8500మంది పాల్గొనగా.. పసుపుల కృష్ణారావు గోల్డ్మెడల్ సాధించాడు. బంగారు పతకం సాధించిన హెడ్ కానిస్టేబుల్ కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొని విజయాలు సాధించి,దేశానికి, రాష్ట్రానికి, వనపర్తి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఎస్పీ గారు ఆశభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్,డిసిఆర్బీ ఎస్సై, తిరుపతి రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నులి పురుగులను నిర్మూలిద్దాం.. డాక్టర్ శ్రీలక్ష్మి

**మద్దికేర:ఉదయం న్యూస్:**



జాతీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా మంగళవారం మద్దికేర మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాలలు, కళాశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఒకటి నుంచి 19 సంవత్సరంల లోపు పిల్లలకు నులిపురుగుల నిర్మూలనకై ఆల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలను వైద్యాధికారులు మంగళవారం రోజున పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మద్దికర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శ్రీలక్ష్మీ,డాక్టర్ రాగిణి మాట్లాడుతూ నులి పురుగులను నిర్మూలించాలని,నులి పురుగులు ఉన్న పిల్లలు పోషకాహార లోపం,రక్తహీనత, శారీరక మానసిక లోపాలతో ఉంటారని, పిల్లలకు నులిపురుగులు రాకుండా వారానికి ఒకసారి గోళ్లను కత్తిరించుకోవాలని,ఎప్పుడు శుభ్రమైన నీటిని తాగాలని,ఆహార పదార్థాలపై కప్పి ఉంచాలని,కూరగాయలు పళ్ళను శుభ్రంగా నీటితో అడగాలని,బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయకుండా వ్యక్తిగత మరుగుదొడ్లు వాడాలని, పిల్లలకు ఆరోగ్య విద్య అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా,ఆరోగ్య పర్యవేక్షకులు సూర్యనారాయణ, కృష్ణమ్మ హెల్త్ ప్రొవైడర్లు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల దినోత్సవం విజయవంతం...వైద్యాధికారులు.

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



చాపాడు మండలంలోని నక్కలదిన్నె, చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఉన్నత పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ, ప్రవేటు విద్యా కేంద్రాల్లో మంగళవారం జాతీయ నులిపురుగుల దినాన్నిఒకటి నుండి పంతొమ్మిది సంవత్సరాలలోపు కౌమారులవరకు ప్రతీ ఒక్కరికీ నులిపురుగుల నివారణ కోసం అల్బాన్డజోల్ మాత్రలను పంపిణీ చేసి మధ్యాహ్నం భోజనానంతరం విద్యార్థులకు చప్పరించి మింగించారని వైద్యాధికారులు శివ ప్రసాద్ రెడ్డి, కావ్య మాధురి శ్రీవాణి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాలవయసు పైన ఉన్న బాల బాలికలకు 400 మిల్లీగ్రాముల పూర్తి మాత్రను రెండు సంవత్సరాలవయసు లోపువారికి సగం మాత్రను( 200 మిల్లీ గ్రాములు)ఇవ్వడం జరిగిందని వారు తెలియజేశారు. 12వ తేది హాజరుకాని విద్యార్థులకు ఈ నెల 20వ తేదీ( మ్యాప్ అప్ డే)నిర్వహించండం జరుగుతుందని వైద్యాధికార్లు తెలిపారు. ఈ కార్యక్రమం సంవత్సరానికి రెండుసార్లు అంటే ప్రతీ ఆరునెలలకు ఒకసారి దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తద్వారా విద్యార్థులు మట్టిలో ఆడుకోవడం, శుభ్రత పాటించక పోవడం వలన పిల్లల శరీరంలో నులి పురుగులు ఏర్పడతాయని ఒకటి నుండి పంతొమ్మిది సంవత్సరాల వచ్చే వరకు నులి పురుగుల మందులు వాడుతూ ఉండాలని వివరించారు. వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేశారని వారు తెలిపారు . నక్కల దిన్నె లో డాక్టర్ కావ్య మాధురి, అన్నవరం గ్రామంలో డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, చాపాడు లో డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు చాపాడుమండలంలో 6728 మందికివేయవలసిఉండగా6519 మందికివేశారనివారుతెలిపారు..ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ మహదేవ్ యాదవ్,ఆరోగ్య విస్తరణ అధికారి య.రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ డీ.సుకన్య,సూపర్ వైజర్స్ బాబు రెడ్డి, ప్రసాద్, లక్ష్మి దేవి, భవాని,ఉపాధ్యాయులు, ఆశాలు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు కృతజ్ఞతలు తెలియజేసిన పోరుమామిళ్ల సహకార పరపతి సంఘం చైర్మన్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



పోరుమామిళ్ల సహకార పరపతి సంఘం చైర్మన్ యరసాల గ్రామానికి చెందిన కల్లూరు వెంకట కృష్ణారెడ్డి నూతనంగా ఎన్నిక కాబడిన సందర్భంగా బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మను మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు శాలువా మెమొంటో తో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇవ్వడం నాకు చాలా సంతోషమని అలాగే పోరుమామిళ్ల మండల రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాన్నారు. ఇందుకు సహకరించిన బద్వేల్ మాజీ శాసనసభ్యులు విజయమ్మకు, బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి రితీష్ రెడ్డికి నియోజవర్గ నాయకులకు కార్యకర్తలకు రుణపడి ఉంటాను అని పేర్కొన్నారు. ఆయనతోపాటు డైరెక్టర్లు రామాయపల్లి గ్రామానికి చెందిన అక్కి రమణ, వెంకటాపురం గ్రామానికి చెందిన కె. సుబ్రహ్మణ్యం. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న, పోరుమామిళ్ల తెలుగుదేశం మండల నాయకులు భైరవ ప్రసాద్, సీతా వెంకటసుబ్బయ్య, రామ సుబ్బారావు, ఇమామ్ హుసేన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెన్నరాయుడు, కొండా కృష్ణారెడ్డి, మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అరకులోయ లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం,

విజయనగరం ఆర్టీసీ జోనల్ చైర్మన్ సివేరి దొన్నుదొర

**/అరకులోయ ఉదయం న్యూస్/**



ఇప్పుడు ప్రతి ఒక్కరి నోట అదే మాట సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమం సామాజిక న్యాయం చేసేలా ఆరు ప్రత్యేక హామీలను ప్రకటించారు. అన్ని వర్గాల ప్రజలకు ఆదుకునేందుకు సమగ్ర ప్రణాళిక రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు సూపర్ ఫిక్స్ భాగంగా యువతకు 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు రైతులు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతున్నారు అప్పుల పాలై ఇబ్బంది పడుతున్నారు ఈ నేపథ్యంలో ఒక రైతుకు ఆర్థిక సాయంగా ఏటా 20వేల అందిస్తామన్నారు తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది చిన్నారులు ఉన్న పాఠశాలకు ప్రతి ఒక్కరికి 13వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నమని దొన్నుదొరఅన్నారు పిల్లల తల్లితండ్రులు ఆనందం వ్యక్త పరుస్తున్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు ప్రకటించారు దీనిపై యువతులు విద్యార్థునులు గృహిణిలు ఉద్యోగినిలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ప్రత్యేక పథకాలు అమలు చేయనున్నట్లు ట్రాక్టర్ల వాహనాలతో ర్యాలీ నిర్వహించారు అరకులోయ మండల కేంద్రంలో. విజయనగరం జోన్ ఆర్టీసి రీజినల్ చైర్మెన్ ఆధ్వర్యంలో అరకులోయ మండలం నుండి డుంబ్రిగూడ మండలం అరకు వరకు కూటమి సభ్యులు తో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా దొన్నుదొర మాట్లాడుతూ. ఏడాదికి మొదటి విడత అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నుండి అన్నదాత రైతుల ఖాతాలో. అరకులో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 54 వేల మంది రైతుల ఖాతాలో.. రూ 34 కోట్ల రూపాయలు పైబడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగింది.

# పవన్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నారా?

**అమరావతి, ఉదయం న్యూస్**




జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వేగం పెంచుతున్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం.

జనసేన పార్టీ అధినేత ఇక వేగం పెంచుతున్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఇప్పటి వరకూ ఒక లెక్క. ఈ నాలుగేళ్లు మరొక లెక్క. జమిలి ఎన్నికలు జరిగితే ముందుగానే ఎన్నికలు వస్తాయి. మరోసారి అధికారంలోకి రావాలన్న కసితో పవన్ కల్యాణ్ ఉన్నారు. ఏడాది కాలంగా తన మంత్రిత్వ శాఖకే పరిమితమవుతూ దాని పైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. పెద్దగా పార్టీని కూడా పట్టించుకోలేదు. అదే సమయంలో కాపు సామాజికవర్గానికి కూడా తాను ఎటువంటి ప్రయోజనం అధికారంలోకి వచ్చిన తర్వాత చేయలేదు. కేవలం తన మంత్రిత్వ శాఖను అర్థం చేసుకునేందుకే ఇంత సమయం పవన్ కల్యాణ్ తీసుకున్నారని చెబుతున్నారు.

మంత్రిత్వ శాఖపైనే..

తొలిసారి మంత్రిగా బాధ్యతలను చేపట్టడం అందులో ఫెయిల్ కాకూడదన్న భావనతోనే పవన్ జనానికి, క్యాడర్ కు దూరంగా ఉన్నారంటున్నారు. ఇక హనీమూన్ పీరియడ్ ముగియడంతో పాటు పవన్ పనితీరుపై విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. జనసేన నేతలు కూడా సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. తాము అప్పుల పాలయ్యామని, తమకు కనీసం పదవులు కూడా దక్కడం లేదని, కనీసం తమకు కూటమి పార్టీల్లో గౌరవం కూడా సరిగా దక్కడం లేదన్న అసంతృప్తితో ఉన్నారు. అందుకే పవన్ కల్యాణ్ పై గతంలో విమర్శలు చేస్తే వెంటనే సోషల్ మీడియా ద్వారానో, మీడియా సమావేశాలు పెట్టి ఖండించే వారు. కానీ గత కొద్ది రోజులుగా మాత్రం మౌనంగా ఉంటున్నారు.

అసలుకే ఎసరు అని,

ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే నాలుగేళ్లలో పార్టీ బలోపేతం మాట దేవుడెరుగు? అసలు కే ఎసరు వస్తుందని భావించి పవన్ కల్యాణ్ ఇక నియోజకవర్గాల వారీగా ముఖ్య నేతలతో సమావేశమవ్వడానికి నిర్ణయించుకున్నారు. నియోజకవర్గాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకోవడం మాత్రమే కాకుండా వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అదే సమయంలో కూటమి పార్టీలో కేర్ చేయని నియోజకవర్గాలను గుర్తించి అక్కడ పర్యటించేందుకు కూడా ప్లాన్ చేసుకుంటున్నట్లు సమాచారం. తద్వారా అక్కడి నేతల్లో జోష్ నింపడమే కాకుండా తెలుగుదేశం పార్టీ నేతలకు కూడా పరోక్ష హెచ్చరికలు జారీ చేయవచ్చని భావిస్తున్నారు.

ఈ ప్రతిపాదనలతో

దీంతోపాటు మరో ప్రతిపాదనను కూడా చంద్రబాబు నాయుడు ముందు పవన్ కల్యాణ్ పెట్టే అవకాశముందని తెలిసింది. వరసగా అనేక నియోజకవర్గాల నుంచివస్తున్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకుని ప్రతి మూడు నెలలకు ఒకసారి కూటమి పార్టీల అగ్రనేతల ఉమ్మడి సమావేశం నిర్వహించాలని కూడా చంద్రబాబును కోరనున్నట్లు తెలిసింది. కనీసం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూడా జనసేన నేతలను కొందరు టీడీపీ నేతలు అడ్డుకుంటుండటంతో అటువంటి విషయాలను కూడా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటిని వెంటనే పరిష్కరించాలని, అవసరమైతే ఆ నియోజకవర్గాల నేతలను పిలిపించి మాట్లాడాలని కూడా పవన్ కల్యాణ్ డిసైడ్ అయినట్లు తెలిసింది. మొత్తం మీద పవన్ కల్యాణ్ తన రూటు మార్చి వెళ్లేందుకు రోడ్డు మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నారు.

## ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతాం:ఎస్ ఎఫ్ ఐ శాఖ

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



నేడు ఐక్య విద్యార్థి దినోత్సవం సందర్భంగా బ్రహ్మంగారిమఠం మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ అరవింద్ అధ్యక్షతన జెండాను మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సునీల్ అరవింద్ రాజశేఖర్ లు మాట్లాడుతూ...

స్వాతంత్ర పోరాట ఉద్యమంలో విద్యార్థుల పోరాటాలు చాలా కీలకమైనవని, స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది విద్యార్థులు అమరులయ్యారు. బ్రిటిష్ వాళ్ల పాలన నుండి దేశ స్వాతంత్ర విముక్తి కోసం దేశ ప్రజలతోపాటు విద్యార్థులు కూడా పాల్గొని దేశ స్వాతంత్రం సాధించుకో గలిగారు. కనుక ఆ పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థులు అందరూ కూడా దేశంలోనూ ప్రజా వ్యతిరేక విద్యార్థి వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని వారు కోరారు. అలాగే నేటికీ ఇంటర్మీడియట్ విద్యార్థులకు పార్టీ పుస్తకాలను త్వరగా కూటమి ప్రభుత్వం అందించాలని, చాలా చోట్ల విద్యార్థులకు సంఖ్య తక్కువ ఉందని కారణంతో పాఠశాలలను మూత వేసే విధానాన్ని ఆపాలని వారు డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలకు అనుమతిని రద్దు చేస్తూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ, ఇంటర్ బోర్డు తీసుకొచ్చిన అప్రజాస్వామిక ఉత్తర్వులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల పక్షాన విద్యార్థి సంఘాల పక్షాన ఉండాలని లేనిపక్షంలో పోరాటాలు శ్రీకారం చుడతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, వీర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సీసీ కు ఘన సన్మానం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలి లోని వెలుగు కార్యాలయం నందు సిసి గా విధులు నిర్వహిస్తున్న కర్రెన్న దేవనకొండ మండలంకు బదిలీ కావడంతో తోటి సిబ్బంది వెలుగు కార్యాలయం నందు మంగళవారం రోజున ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏపీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు వృత్తి రీత్యా బదిలీలు సహజమని ఆయన తెలియజేశారు. ప్రజలకు లబ్ది చేకూర్చడమే లక్ష్యంగా పెట్టుకొని విధులను నిర్వహించాలని ఆయన తెలియజేశారు.తుగ్గలి మండలంలో సీసీగా కర్రెన్న లబ్ధిదారులకు మంచి సేవలను అందించారని వారు కొనియాడారు.ఈ సందర్భంగా వెలుగు కార్యాలయ సిబ్బంది శాలువా, పూలమాలలతో సన్మానించి బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం రాధాకృష్ణ, హెచ్డిసిసి ఆంజనేయులు,సీసీ లు, వివోఏ లు తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండ ఎస్సీ కాలనీ లో డ్రైనేజీలు , రోడ్ల సమస్య పరిష్కరించాలి.....

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఆగష్టు 12**



దేవనకొండ మండలంలోని ఎస్సీ కాలనీ లో డ్రైనేజీ మురుగునీరు సమస్యలను చేపట్టాలని అదేవిధంగా ఎస్సీ కలంలో అంతర్గత రోడ్ల సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా రహదారుల్లో వెళ్లాలంటే మురుగునీరు డ్రైనేజీ , సరైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ఈ సమస్య పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి అశోక్, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర శ్రీనివాసులు డిమాండ్ చేశారు..

## మానవత్వం చాటుకున్న గ్యారల శ్రీనివాస్ గౌడ్...

**ఉదయం న్యూస్ ప్రతినిధి**



పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ సామాజిక సేవలో భాగంగా ఒక ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందించారు. స్థానిక రాజీవ్ గృహకల్ప కాలనీలో నివసిస్తున్న తాడూరి పుష్పలీల-అంజయ్యల కుమార్తె వివాహానికై రూ.10,000లు అందజేశారు.ఈ సందర్భంగా గ్యారల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, సమాజంలో అవసరమున్న కుటుంబాలకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందించేందుకు తాను సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఆడబిడ్డ తల్లిదండ్రులు ఈ సహాయంపై అపార సంతోషం వ్యక్తం చేస్తూ, కష్టకాలంలో తోడ్పాటు అందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో సైతం గ్యారల శ్రీనివాస్ గౌడ్ పలు సామాజిక సేవా కార్యక్రమాలను పాల్గొన్న విషయం విధితమే...

## విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం 90 ఏళ్ల ఉద్యమబాట.

**ఉదయం న్యూస్: దేవనకొండ ఆగస్టు 12**



విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమం అలుపెరగన్నదని ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు ఎం. నరసరావు, ఎం. మనోజ్ కుమార్ లు పేర్కొన్నారు. మంగళవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కే.భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ముందుగా ఏఐఎస్ఎఫ్ అరుణ పతాకాన్ని మాజీ విద్యార్థి సంఘం నాయకులు ఎమ్. మనోజ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ మాత్రమే అన్నారు.ఉద్యమాలలో ఉద్భవించి, పోరాటాలలో రాటుదేలి సామ్యవాద, సమ సమాజ స్థాపన కోసం అవిరళ త్యాగాలతో ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ అన్నారు.లి"స్వాతంత్రం మా జన్మహక్కు"అని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్రభాగాన నిలిచింది ఏఐఎస్ఎఫ్. నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుందన్నారు. మార్క్సిజం, లెనినిజం తన ఊపిరిగా, శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, సెక్యులరిజాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం తన కర్తవ్యమని సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 89 సంవత్సరాలు పూర్తిచేసుకుని 90వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. మండలంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందయని ఆరోపించారు. ప్రధానంగా మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర (డిఎన్టి హాస్టల్) తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అలాగే బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మోడల్ స్కూల్ ఏర్పాటు చేసి విద్యారంగ వృద్ధికి తోడ్పడాలని కోరారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతర కార్యక్రమాలకు ఏఐఎస్ఎఫ్ శ్రీకారం చుట్టనుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యార్థి సంఘం నాయకులు సురేష్, రంజాన్, రామంజి, సిపిఐ నాయకులు బజారి, ప్రసాద్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లికి గుడి ఉత్సవం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠానికి సమీపంలో ఉన్న శ్రీశ్రీశ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి దేవాలయం దగ్గర మంగళవారం గుడి గుడి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవ ఉభయ దాతలు ప్రకాశం జిల్లా,కనిగిరి వాస్తవ్యులు బ్రహ్మయ్య వారి ధర్మపత్ని కవిత మరియు వారి బంధువులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.ఈ గుడి ఉత్సవము ఫిట్ పర్సన్ శంకర బాలాజీ,మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన పక్కాదులు స్థానిక ప్రజలు మఠన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,